తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్
నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 306 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 20 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం

సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేకు లేఖలు రాసిన ఎమ్మెల్సీ కవిత



## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్న బీజేపీ

రాష్ట్రవ్యాప్తంగా రథయాత్రలకు సిద్ధమవుతున్న ప్రధాన నాయకులు

ఒకేసారి ఐదు క్లస్టర్లలో మొదలుకానున్న యాత్రలు



## ప్రధాని మోదీది రైతుల పట్ల దుర్మార్గపు పాలన

చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ



2

## హైకోర్టు తీర్పు మేరకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలి

2008 డీఎస్సీ బాధిత అభ్యర్థులు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి





# మేడారం.. సర్వం సిద్ధం

మంత్రులు ఆదేశాలతో ప్రత్యేకతలలెన్నో

మేడారం జాతరకు సర్వం సిద్ధం, ఈసారి ఎన్నో ప్రత్యేకతలతో మంత్రులు కొండా సురేఖ, సీతక్క వనదేవతలను భక్తులు ప్రశాంతంగా దర్శించుకునేలా క్యూ లైన్లు, జంపన్న వాగులో భక్తులు స్నానాలు చేసేందుకు పెద్ద ఎత్తున షవర్లు, పారిశుద్ధ్య నిర్వహణకు 4000 మంది కార్మికుల నియామకం జాతర కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 6వేల బస్సులను మేడారానికి నడుపడం, భారీ బందోబస్తూ, నూతన సాంకేతిక ఇలా ఇంకా ఎన్నో ప్రత్యేకతలను ఇమిడించారు.

# ఢిల్లీని తాకినా మారు మూల గ్రామం

కూరెళ్ల గ్రంథాలయం ప్రారంభం

కూరెళ్ళ సేవలు మరువలేనివి: గవర్నర్ తమిళి సై

ఈ కార్యక్రమం కోసమే ఇక్కడికి వచ్చా.. హాజరవ్వడం సంతోషకరం

సుమారు రూ.11లక్షల నిధుల మంజూరు.. ప్రొసిడింగ్ అందజేత

గ్రంథాలయానికి 8500 పుస్తకాలు, 1000 నోట్ బుక్స్ అందజేత

గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తా: గవర్నర్



2



## రైతుల చలో ఢిల్లీకి తాత్కాలికంగా బ్రేక్

కేంద్రం, రైతుల మధ్య చర్చల్లో కీలక పరిణామం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 19 (తీన్మార్ న్యూస్): ఢిల్లీలో రైతుల నిరసనలతో దేశ వ్యాప్తంగా మరోసారి ఈ ఘటన వార్తలలో నిలిచింది. ఇప్పటికే కేంద్రం, రైతులతో పలుదఫాలుగా చర్చించిన విషయం తెలిసిందే. అయిన కూడా రైతులు, కేంద్రం ముందు ఉంచిన డిమాండ్ మీద ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఆగ్రహించిన అన్నదాతలు ఢిల్లీకి చేరుకుంటున్నారు. ఇప్పటికే పంజాబ్, హర్యానాలోని శంబువద్ద భారీగా ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. హైవేల మీద రైతులు వంట వార్పులు చేసుకుంటున్నారు. దీంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇక కేంద్రం ఇప్పటికే మూడు సార్లు రైతులతో సమావేశం అయ్యింది. ఆదివారం తాజాగా, అర్ధరాత్రి వరకు కేంద్రం

మిగతా 2 లో

## రద్దయిన కొద్ది గంటల్లోనే గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల





.. వివరాలు 2లో

మే లేదా జూన్ లలో ప్రిలిమినరీ, సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో గ్రూప్ 1 మెయిన్స్ ఎగ్జామ్

ఓ ప్రకటనలో పేర్కొన్న టీఎస్పీఎస్సీ

ఆనందాశ్చర్యములలో అభ్యర్థులు

## టీఎస్ పీఈసెట్ షెడ్యూల్ విడుదల





.. వివరాలు 2లో

మార్చి 12న విడుదల కానున్న నోటిఫికేషన్

మార్చి 14 నుంచి స్వీకరించనున్న ఆన్‌లైన్ దరఖాస్తులు





# మేడారం జాతరకు సర్వం సిద్ధం

ములుగు, ఫిబ్రవరి 19 (తీన్మార్ న్యూస్): మేడారం జాతరకు సర్వం సిద్ధం, ఈసారి ఎన్నో ప్రత్యేకతలతో మంత్రులు కొండా సురేఖ, సీతక్క వనదేవతలను భక్తులు ప్రశాంతంగా దర్శించుకునేలా క్యూ లైన్లు, జంపన్న వాగులో భక్తులు స్నానాలు చేసేందుకు పెద్ద ఎత్తున షవర్లు, పారిశుధ్య నిర్వహణకు 4000 మంది కార్మికుల నియామకం జాతర కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 6వేల బస్సులను మేడారానికి నడుపడం, భారీ బందోబస్తు, నూతన సాంకేతిక ఇలా ఇంకా ఎన్నో ప్రత్యేకతలను ఇమిడించారు. జాతరకు ముందు నుంచే పెద్ద సంఖ్యలో మేడారానికి భక్తులు తరలివస్తున్నారు. జాతరకు దేశంలోని వివిద ప్రాంతాల నుంచి మొత్తం సుమారు రెండు కోట్ల మంది వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. వనదేవతలను భక్తులు ప్రశాంతంగా దర్శించుకునేలా క్యూ లైన్లు పెంచారు. జంపన్న వాగులో భక్తులు స్నానాలు చేసేందుకు పెద్ద ఎత్తున షవర్లు ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య నిర్వహణకు 4000 మంది కార్మికులను నియమించారు. జాతర కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 6 వేల బస్సులను మేడారానికి నడుపుతుంది ప్రభుత్వం. ఈ బస్సులను ఈ నెల 18 నుంచి 26 వరకు బస్సులను నడుపుతున్నారు. ఇందుకు 9 వేల మంది సిబ్బందిని నియమించారు. మేడారంలో 55 ఎకరాల విస్తీర్ణంలో తాతాలిక బస్‌స్టేషన్ ఏర్పాటు చేశారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే 30 ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. ఇక మేడారం జాతరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు పోలీసులు. జాతరకు వెళ్లే దారులన్నీంటిని పోలీసులు పహారా కాస్తున్నారు. 4,800 సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. ఐదుగురు ఐఏఎస్‌ల పర్యవేక్షణలో మావోయిస్టు యాక్షన్ టీంపై స్పెషల్ ఫోకస్ పెట్టారు పోలీసులు. %ఎ×ూ, ఎఎ×ూ%లకు ఎలాంటి ధోకా లేదంటున్నారు పోలీసులు. ఇక జాతర కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదనే ఉద్దేశంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

## ఢిల్లీని తాకిన మారు మూల గ్రామం

భువనగిరి జిల్లా బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 19 (తీన్మార్ న్యూస్): డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయాల ద్వారా రాబోయే తరాలకు పుస్తకాలను అందించడం చాలా గొప్ప విషయమని రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందరా రాజన్ అన్నారు. సోమవారం రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఆచార్య కూరెళ్ల గ్రంథాలయ భవనాన్ని రాష్ట్ర గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ చాలా పనులలో ఉన్నా కూడా గ్రంథాలయాన్ని ప్రారంభించాలని వచ్చానని, మహానుభావుడు ఆచార్య కూరెళ్ల ను కలవడం చాలా సంతోషంగా ఉందని, అందుకు కారణం ఆయన పుస్తక పఠనం కోసం చేస్తున్న పనులని, పుస్తకాలు మంచి ప్రపంచాన్ని సృష్టిస్తాయని, మంచి స్థానం కల్పిస్తాయని, వెల్లంకి గ్రామానికి రాజ్ భవనే వచ్చిందని అన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ఎల్లంకి గ్రామాన్ని, ఆచార్య కూరెళ్ల గ్రంథాలయాన్ని ప్రస్తావించడం పట్ల ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. యువత పోటీ పరీక్షలకు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెల్లంకి ఒక ప్రత్యేక స్థానం సంపాదించిందని, ఆచార్య కూరెళ్ల ప్రతి ఒక్కరికి రోల్ మోడల్ అని, చదవడం కోసం వారు గ్రంథాలయాలకు చేస్తున్న సేవల పట్ల, రాబోయే తరాలకు వారు అందిస్తున్న పుస్తకాల పట్ల వారికి నేను శాల్యూట్ చేస్తున్నానని అన్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కోనూరు లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ గ్రంథాలయాల పట్ల ఎంతో శ్రద్ధ కనబరుస్తారని, కూరెళ్ల గ్రంథాలయానికి 8500 పుస్తకాలు, 1000 నోటు బుక్కులు అందజేస్తున్నారని తెలిపారు. గ్రంథాలయానికి మంజూరు చేసిన చేసిన రూ.10 లక్షల 63 వేల 470 రూపాయల శాంక్షన్ ప్రొసీడింగ్స్ రాష్ట్ర గవర్నర్ కూరెళ్ల విఠలాచార్యకు అందజేశారు. ఈ సందర్భంగా కూరెళ్ల విఠలాచార్య కుటుంబ సభ్యులు రాష్ట్ర గవర్నరును సన్మానించారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్, గవర్నర్ సెక్రెటరీ సురేంద్రమోహన్, జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, డిసిపి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహశీల్దార్ లాల్ బహుదూర్, ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్, కవులు, రచయితలు సాహిత్య ప్రియులు, ప్రజలు, మెడికల్ సిబ్బంది, తదితర శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ రాజ్యం పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఉద్యోగావకాశాల్లో మహిళల హక్కలను హరించేలా రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణలో ఆడబిడ్డలకే కాకుండా వికలాంగుల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నియామకాల్లో ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 3ను వెనక్కి తీసుకునేలా సీఎం రేవంత్ రెడ్డిని ఆదేశించాలంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సోమవారం ఎమ్మెల్సీ కవిత లేఖలు రాశారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు అమలవుతున్నాయని, మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్ ఇస్తూనే వర్టికల్ రిజర్వేషన్లతో సమానంగా అమలు చేయాలంటే రోస్టర్ పాయింట్లను పెట్టాలనే ప్రతిపాదన 1996లో తెరమీదికి వచ్చిందని పేర్కొన్నారు. దాంతో జవో 41, 56లను ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. 100 ఉద్యోగాల ఉంటే 33 ఉద్యోగాలు కచ్చితంగా మహిళలకు వస్తాయని, అదనంగా మరన్ని ఉద్యోగాలు కూడా వచ్చే ఆస్కారం ఉండేదని వివరించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హారిజాంటర్ రిజర్వేషన్లు అమలు చేస్తూనే రోస్టర్ పాయింట్లు ఎత్తివేయడానికి జీవో 3ని తీసుకొచ్చిందని తెలిపారు. రోస్టర్ పాయింట్లు రద్దు చేయడం వల్ల 100 ఉద్యోగాల్లో మహిళలకు 33 ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధనకు భంగం కలుగుతుందని, 33 కంటే తక్కువ ఉద్యోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకే తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలపై పెట్టే దృష్టి రోస్టర్ పాయింట్లపై పెట్టి ఉంటే ఈ రోజు ఆడబిడ్డలకు అన్యాయం జరిగేది కాదని అన్నారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో3ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. జీవో 3ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయిలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటో సోనియా గాంధీ చెప్పాలన్నారు. జీవోను వెనక్కి తీసుకోవాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు జారీ చేయాలని సోనియా గాంధీకి కవిత విజ్ఞప్తి చేశారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్న బీజేపీ

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పదికి పైగా పార్లమెంట్ సీట్లలో గెలుపే లక్ష్యంగా బీజేపీ సమరశంఖం పూరిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా రథయాత్రలకు సిద్ధమైంది. రాష్ట్రాన్ని ఐదు క్లస్టర్లుగా విభజించారు. అవే కొమురం భీం, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, కాకతీయ భద్రకాళీ, కృష్ణమ్మ క్లస్టర్స్. ఈ ఐదు క్లస్టర్లలో ఒకేసారి యాత్రలు చేపడుతోంది. మంగళవారం నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్రలకు పలువురు జాతీయ నేతలను తీసుకుస్తోంది రాష్ట్ర బీజేపీ. ఈ మేరకు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు తెలంగాణ బీజేపీ నేతలు. ఆ తర్వాత.. విజయ సంకల్ప యాత్ర ప్రచార రథాలకు పూజలు చేసి ప్రారంభించారు కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి.. బీజేపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యాత్రలు ఉంటాయని చెప్పారు కిషన్ రెడ్డి. హైదరాబాద్ సీటు సహా 17 స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులంతా యాత్రల్లో పాల్గొంటారని కిషన్ రెడ్డి తెలిపారు. దేశమంతా మోదీ నాయకత్వాన్ని కోరుకుటోందని చెప్పారు ఈటల రాజేందర్. తెలంగాణలో పార్టీలను చూడకుండా మోదీకి ఓట్లెయ్యడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రజల ఆదరణ కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ అలవికాని హామీలను ప్రజాక్షేత్రంలో నిలదీస్తామన్నారు ఈటల. గెలిచే వారికే టికెట్లు ఉంటాయని, పార్లమెంట్ బరిలో తాను కూడా ఉంటానని ఈటల రాజేందర్ తెలిపారు. కాగా మంగళవారం నుంచి తెలంగాణ వ్యాప్తంగా విజయ సంకల్ప రథ యాత్రలు ప్రారంభంకానున్నాయి. ఐదు క్లస్టర్లలో ఒకేసారి బస్సుయాత్రల ప్రారంభానికి ఏర్పాట్లు చేశారు. ముఖ్య అతిథులుగా అస్సాం సీఎం, గోవా సీఎం.. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సహా పలువురు కీలక నేతలు హాజరుకానున్నారు. మొత్తం 4,238 కిలోమీటర్ల మేర రథయాత్రలు కొనసాగనున్నాయి. యాత్రల ముగింపు సభకు ప్రధాని మోదీ హాజరుకానున్నారు. కొమురం భీం క్లస్టర్ రథయాత్రను అసోం సీఎం హిమాంత బిశ్వశర్మ ప్రారంభిస్తారు. ఈ యాత్ర ఆదిలాబాద్ జిల్లా ముథోల్‌లో మొదలై నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ముగుస్తుంది. మొత్తం 21 అసెంబ్లీ నియోజకవర్గాలు, 3 పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఈ యాత్ర సాగనుంది. ఇక రాజేశ్వరి క్లస్టర్ యాత్రను గోవా ముఖ్యమంత్రి ప్రమోద్‌సావంత్ ప్రారంభిస్తారు. వికారాబాద్ జిల్లా తాండూర్‌లో ఈ యాత్ర మొదలై కరీంనగర్‌లో ముగుస్తుంది. 4 పార్లమెంట్ నియోజకవర్గాలు, 28 అసెంబ్లీ నియోజకవర్గాలు ఈ క్లస్టర్‌లో కవర్ అవుతాయి. భాగ్యలక్ష్మి క్లస్టర్ విషయానికి వస్తే భువనగిరిలో ప్రారంభమయ్యే ఈ బస్సు యాత్ర 3 పార్లమెంట్ నియోజకవర్గాలు 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ హైదరాబాద్‌లో ముగుస్తుంది.

భద్రాచలం నుంచి కాకతీయ- భద్రకాళీ క్లస్టర్‌ప్రారంభం కానుంది. ములుగు వరకు సాగే ఈ యాత్రలో 3 పార్లమెంట్ నియోజకవర్గాలు, 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేసేలా బీజేపీ ప్లాన్ చేసింది.

కృష్ణమ్మ క్లస్టర్ యాత్రను కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించనున్నారు. ఈ బస్సు యాత్ర 3 పార్లమెంట్ నియోజకవర్గాలు, 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ నల్గొండలో ముగుస్తుంది. ఇలా ఐదు ఏరియాల్లో ఒకేసారి యాత్రలు ఉంటాయి. ఇక ముగింపు సభకు ప్రధాని మోదీ హాజరుకానున్నారు.

## ప్రధాని మోదీది రైతుల పట్ల దుర్మార్గపు పాలన

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (తీన్మార్ న్యూస్): రైతు నేస్తంగా ఉంటూ ఛత్రపతి శివాజీ మహారాజ్ పాలనా కొనసాగించారని, నేడు ప్రధాని మోదీ రైతు శత్రువుగా మారి దుర్మార్గపు పాలనా కొనసాగిస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ ఆరోపించారు. హిమాయత్‌నగర్‌లోని మగ్ధుం భవన్‌లో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో చారిత్రక ఛత్రపతి ఛాయాచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ముందుగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నారాయణ, వీఎస్ బోస్, బాల నరసింహ, ఎస్ ఛాయాదేవి, స్టాలిన్, బీ వెంకటేశం, నేదునూరి జ్యోతి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ నాలుగు వందల సంవత్సరాల క్రితం రైతుల సంక్షేమం, వారి ప్రయోజనాల కోసం ఛత్రపతి శివాజీ అనేక సంస్కరణలు తన పరిపాలనలో తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. తన రాజ్యంలోని రైతులను నేరుగా పిలిపించి వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. భూస్వామ్య వ్యవస్థను తొలగించి నూతన రెవెన్యూ వ్యవస్థను నెలకొల్పడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంట దిగుబడి ఆధారంగా ఆ పంట యొక్క విస్తీర్ణాన్ని కొలిచి, ఆ తర్వాత మాత్రమే పన్నులు వసూలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు. నేడు అధికారంలో కొనసాగుతున్న మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని నారాయణ ధ్వజమెత్తారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తానని పార్లమెంటులో ప్రగల్బాలు పలికిన మోదీ అనంతరం హామీలు నెరవేర్చకుండా రైతులను మోసం చేసాడని మండిపడ్డారు. రైతులు తిరిగి తమ హక్కులను సాధించుకోవడానికి చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. కానీ రాజధానికి బయలుదేరిన రైతులను ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. పోలీసు సైన్యం పహారాల మధ్య ఢిల్లీ బోర్డర్లను ప్రభుత్వం దిగ్బందించడం సిగ్గుచేటన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ చర్యలన్నింటినీ ప్రతిఘటిస్తూ ముందుకు వస్తున్న రైతులపై రబ్బర్ బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రోన్ల సహాయంలో పిల్లేట్లను వదులుతూ, లాఠీచార్జి చేస్తూ రైతులను గాయపరుస్తున్నాని మండిపడ్డారు. ప్రజలకు అన్నం పెడుతున్న రైతాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైన, ప్రజాస్వామిక వాదులపైన ఉన్నదని నారాయణ తెలిపారు.

## హైకోర్టు తీర్పు మేరకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (తీన్మార్ న్యూస్): హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు తమకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని డీఎస్సీ 2008 బాధిత అభ్యర్థులు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం దాదాపు 200 మందికి పైగా అభ్యర్థులు సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో.. సీఎం వ్యక్తిగత కార్యదర్శి జైపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ బాధితులు మాట్లాడుతూ తాము న్యాయం కోసం 15 ఏళ్లుగా ఎదురుచూస్తున్నామని వాపోయారు. 2008 డీఎస్సీలో నష్టపోయిన మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఈ నెల 8న రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి సూచించిందని చెప్పారు. ఈ మేరకు తమకు నియామక ప్రక్రియ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై సమగ్రంగా అధ్యయనం చేస్తామని, రెండు రోజుల్లోగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక అందజేస్తామని చెప్పారు.

## రైతుల చలో ఢిల్లీకి తాత్కాలికంగా బ్రేక్


మొదటి పేజీ తరువాయి

తరపున అగ్రికల్చర్ మంత్రి అర్జున్ ముండా, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ రైతునేతలతో చర్చించారు. పంజాబ్ సీఎం భగివంత్ మాన్ కూడా రైతులతో జరిగిన సమాదేశంలో పాల్గొన్నారు. సమావేశం తర్వాత కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఐదేళ్లపాటు పప్పుధాన్యాలు, మొక్కజొన్న, పత్రిపంటలను ప్రభుత్వ ఏజెన్సీలు మినిమం సపోర్ట్ ప్రైజ్ కు కొనుగోలు చేస్తాయన్నారు. కందులు, మినుములు, మైసూర్ పప్పు విషయంలో కూడా ఒప్పందాలు ఉంటాయన్నారు. కొనుగోలుపై ఎలాంటి పరిమితి ఉండదన్నారు. ప్రత్యేకంగా పోర్టల్ ను డెవలప్ చేస్తామన్నారు. దీనిపై రైతులు సోమ, మంగళవారం నిపుణులతో చర్చిస్తామని రైతునేత శర్వాన్ సింగ్ వెల్లడించారు. ప్రస్తుతానికి చలో ఢిల్లీ హోల్డ్ లో పెట్టామని, ఆ తర్వాత డిమాండ్ లపై కేంద్రరం స్పందన ఆధారంగా ఫిబ్రవరి 21న మరోసారి ప్రారంభిస్తామని వెల్లడించారు. ఇప్పటికే కేంద్రం రైతులతో మూడు సార్లు సమావేశమయిన విషయం తెలిసిందే. కనీస మద్దతు ధర, స్వామినాథన్ కమిటీ సిఫార్సులు, రైతులు, కూలీలకు ఫించన్లు, రైతులపై నమోదైన కేసుల కొట్టివేత, భూసేకరణ పునరుద్ధరణ మొదలైన వాటిపై చర్యలు తీసుకొవాలన్నారు.'

## టీఎస్ పీఈసెట్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (తీన్మార్ న్యూస్): టీఎస్ పీఈసెట్-2024 షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎస్ మల్లేష్ కలిసి విడుదల చేశారు. మార్చి 12వ తేదీన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. మార్చి 14 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ మే 15. ఆలస్య రుసుముతో మే 31వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించొచ్చు. జూన్ 10 నుంచి 13వ తేదీ మధ్యలో టీఎస్ పీఈసెట్ రాతపరీక్షలను నిర్వహించనున్నారు. టీఎస్ పీఈసెట్ ద్వారా బీపీఎడ్, డీపీఎడ్ కోర్సుల్లో ప్రవేశాలను కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది టీఎస్ పీఈసెట్‌ను శాతవాహన యూనివర్సిటీ నిర్వహిస్తోంది.

## రద్దయిన కొద్ది గంటల్లోనే గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల




హైదరాబాద్, ఫిబ్రవరి 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ గ్రూప్-1 నోటిఫికేషన్ ను టీఎస్‌పీఎస్సీ సోమవారం రద్దు చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ ఓ ప్రకటనలో పేర్కొంది. 2022లో 503 పోస్టులతో గత ప్రభుత్వం గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. కాగా రాద్దయిన కొద్ది గంటల్లోనే ఊహించని విదంగా మళ్ళీ తెలంగాణలో గ్రూప్ 1 సర్వీసులను భర్తీ చేయడానికి కొత్తగా నోటిఫికేషన్ ను టీఎస్పీఎస్సీ విడుదల చేసింది. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పిదాల వల్ల గ్రూప్ 1 ఇప్పటికే అనేక పర్యాయాలు క్యాన్సిల్ అయ్యింది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ అధికారంలో వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి టీఎస్పీఎస్సీని సమూలంగా ప్రక్షాళన చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన గ్రూప్ 1 నోటిపికేషన్ రద్దు చేసిన గంటల వ్యవధిలోనే కొత్తగా నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగును ఒక్కసారిగా షాకింగ్ కు గురిచేసింది ప్రభుత్వం. తాజాగా ప్రకటించిన గ్రూప్ 1 నోటిఫికేష్ లో 563 పోస్టులు ఉన్నాయి. వీటికి ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14 వ తేదీ సాయంత్ర 5 గంటల వరకు అభ్యర్థుల నుంచి ఆన్లైన్ అప్లికేషన్ లు తీసుకొనున్నారు. మే లేదా జూన్ లలో ప్రిలిమినరీ, సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో గ్రూప్ 1 మెయిన్స్ ఎగ్జాన్ ను నిర్వహిస్తామని షెడ్యూల్ ను టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ ను విడుదల చేసింది. అదే విధంగా పోస్టుల వివరాలు, వయో పరిమితి, వేతనం తదితర పూర్తి వివరాలను టీఎస్పీఎస్సీ సైట్ లో అధికారులు అప్ డేట్ చేశారు. ఈ క్రమంలో నిరుద్యోగులు ఒకింత ఆశ్చర్యానికి గురౌతున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# రైతులు దేశ ద్రోహులా?

రైతులు మరోసారి తమ డిమాండ్లకు దేశ రాజధాని పరిసరాల్లో వీధుల్లోకి రావలసి వచ్చింది. వారి డిమాండ్ల మంచిచెడులను అటుంచితే, ఈ సందర్భంగా రైతుల గురించి ముఖ్యంగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విషప్రచారం కొనసాగుతూ ఉండటం దురదృష్టకరం. ఒకప్పుడు దేశానికి అన్నం పెట్టే రైతులను 'జై కిసాన్' అంటూ హీరోలుగా చూసిన దేశంలో నేడు ఖలిస్తాన్ మద్దతుదారులుగా చిత్రీకరించే దుస్థితికి దిగజారడానికి మించిన దేశద్రోహం మరొకటి ఉండదు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 2020లో తీసుకొచ్చిన వివాదాస్పదమైన మూడు రైతు చట్టాల పట్ల చెలరేగిన రైతుల ఆగ్రహ జ్వాలలు సుమారు సంవత్సరం పాటు తీవ్ర నిరసనలకు దారితీయగా, స్వయంగా ప్రధాన మంత్రి జోక్యం చేసుకొని, ఆ చట్టాలను ఉపసంహరించుకొంటున్నట్టు పార్లమెంట్ లో ప్రకటించడంతో ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ గత మూడేళ్లలో ఆ దిశలో ఎటువంటి ప్రయత్నం జరగకపోవడంతో రైతులు అసహనానికి గురవుతున్నారు. తిరిగి ఇప్పుడు 'చలో ఢిల్లీ' పేరుతో రైతులు ఉద్యమిస్తున్నారు. ఇప్పుడు రైతులు కొత్తగా ప్రభుత్వం ముందుకు ఈ డిమాండ్లు తీసుకురావడం లేదు. ఎన్నికల ముందు ప్రతిపక్షాలు వీరిని రెచ్చగొడుతున్నాయంటూ బాధ్యతా రహితంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజంగా ప్రతిపక్షాలకు అంతటి బలం ఉంటే ఎన్నికల్లోనే తమ ప్రతాపం చూపే ప్రయత్నం చేసేవి గదా! చివరకు కనీసం మద్దతు ధర గురించి కేంద్ర ప్రభుత్వం నియమించిన 'నిపుణుల కమిటీ' సభ్యుడు ఒకరు ఒక టివి చర్చలో ఉద్యమిస్తున్న రైతులను 'దేశద్రోహులు' అని పేర్కొన్నారంటే 'రైతు వ్యతిరేక' వ్యక్తులు లేదా రైతుల సమస్యలపట్ల కనీసం అవగాహనలేని వ్యక్తులు నేడు కీలక స్థలం లో ఉండటంతో పరిస్థితులను అర్థం చేసుకోలేకపోతున్నారు. స్వాతంత్ర్యం తర్వాత ప్రధాని పదవిలో ఉన్నవారిలో కేవలం ఇద్దరు మాత్రమే నిజమైన రైతులు లేదా వారి ప్రతినిధులు ఉన్నారని చెప్పవచ్చు. వారిలో అగ్రనేత చరణ్ సింగ్. ఆయన ప్రధానిగా పార్లమెంట్ ముఖం చూడకుండానే రాజీనామా చేశారు. ఆ తర్వాత హెచ్‌డి దేవెగౌడ 11 నెలలకు మించి పదవిలో ఉండలేకపోయారు. మిగిలిన ప్రధానులు ఎవ్వరికీ రైతుల సమస్యలపట్ల సరైన అవగాహన లేకపోవడంతోనే వారిసమస్యలను కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల దృష్టిలో చూస్తున్నారు. అయితే, ఇందిరా గాంధీ ప్రధాని పదవి చేపట్టగానే మొదటి సారిగా అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు 'ఓ భిక్ష పాత్రతో భారత్ ప్రధాని అమెరికాకు వచ్చారు' అని అక్కడి మీడియా పతాక శీర్షికతో వార్తలు రాయడంతో ఆమె అవమానంగా భావించారు. వెంటనే భారత్‌లో ఆహారోత్పత్తులు పెంచాలని దృఢమైన నిర్ణయం తీసుకొని, ఆహార విప్లవంను పట్టుదలతో సాధించారు. ఈ సందర్భంగా అధిక దిగుబడి వంగడాలు రూపొందించడంలో ఆమెకు బాసటగా ఎంఎస్ స్వామినాథన్ నిలిచారు. ఈ మధ్య ప్రధాని మోడీ దేశ అభివృద్ధికి నాలుగు 'కులాలు' తనకు ప్రధానం అంటూ యువత, మహిళలు, పేదలు, రైతులు అని చెప్పడం ద్వారా రైతుల అభ్యున్నతే తన ప్రాధాన్యతగా వెల్లడించారు. అయితే 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని ప్రకటించిన ప్రధాని ఇప్పుడా విషయం గురించి మాట్లాడటం లేదు. మరోవంక, తన ప్రభుత్వం పట్ల రైతులు ఆగ్రహంతో ఉన్నారని గ్రహించి ఎన్నికలముందు హడావుడిగా చరణ్ సింగ్, స్వామినాథన్‌లకు 'భారత్ రత్న' లను ప్రకటించారు. కానీ రైతుల సమస్యల గురించి పట్టించుకోవడం లేదు. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని రైతులలో ఇప్పటికీ విశేషమైన ప్రభావం గల చరణ్ సింగ్‌కు 'భారత్ రత్న' ప్రకటించడంతో పార్లమెంట్‌కు సొంతంగా ఎన్నిక కాలేక ఇబ్బందిపడుతున్న ఆయన మనుమడు జయంత్ చౌదరి 'ఇండియా' కూటమి నుండి నిష్క్రమించి 'ఎన్‌డిఎ' కూటమిలో చేరుతున్నట్లు ప్రకటించారు. తద్వారా బిజెపి రాజకీయంగా లోక్‌సభ ఎన్నికలలో ప్రయోజనం పొందే అవకాశం ఉంది. అయితే, కనీస మద్దతు ధరతో పాటు ఇతర డిమాండ్లపై ఇప్పటికి మూడు సార్లు కేంద్ర మంత్రులతో రైతు సంఘాల నాయకులు చర్చలు జరిపినా ప్రయోజనం లేకపోయింది. తమ డిమాండ్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు దేశసరిహద్దులను మూసివేస్తూ కంచెలు వస్తున్నట్లుగా ఢిల్లీ చుట్టూ తీవ్రమైన నిర్బంధాలకు దిగుతున్నారు. భారీ ఎత్తున భద్రతా దళాలను మోహరింపచేసి రైతులు కదలకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు. 2020లో రైతుల మధ్య చీలికలు తీసుకొచ్చి, వారిలో ఖలిస్థాన్ ఉగ్రవాదులు చేరిపోయారంటూ ప్రచారం చేస్తూ ఉద్యమాన్ని అణచి వేయడం ప్రభుత్వానికి సాధ్యం కాలేదు. దాంతో ఇప్పుడు ముందుగానే ప్రభుత్వం అప్రమత్తమై రైతులు అసలు ఢిల్లీకి రాకుండా కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. కనీసం మద్దతు ధరను చట్టబద్ధం చేస్తే ఆహార ద్రవ్యోల్బణం పెద్ద ఎత్తున పెరుగుతుందని, ప్రభుత్వంపై రూ. 10 లక్షల కోట్లమేరకు అదనపు వ్యయం అవుతుందని నిరాధారమైన కథనాలు నేడు మీడియాలో వ్యాపిస్తున్నాయి. భారత్ ను 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచంలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని చెబుతున్న ప్రధాని మోడీ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయకుండా సాధింపగలరా? 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్' తన లక్ష్యంగా ప్రధాని చెబుతున్నారు. దేశ జనాభాలో సగం మంది, అంటే 70 కోట్ల మందికి ఇంకా వ్యవసాయమే జీవనాధారం. వ్యవసాయ కుటుంబాల గురించిన తాజా సర్వే ప్రకారం ఒక్కో కుటుంబం సగటు వార్షిక ఆదాయం రూ. 10,218 మాత్రమే. వారి వ్యవసాయేతర ఆదాయాలను పరిగణనలోకి తీసుకొని పక్షంలో రోజువారీ ఆదాయం రూ. 27 మాత్రమే. అంటే, దేశంలో అత్యంత పేదవారు రైతులే అని గ్రహించాలి. ప్రభుత్వం 23 పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తుంది. వాటిల్లో కేవలం బియ్యం, గోధుమలు మాత్రమే నియంత్రిత మార్కెట్లు ఉన్నాయి. పత్తి, చెరకు, పప్పుధాన్యాలు పాక్షికంగా కొన్ని రాష్ట్రాలలో ఉన్నాయి. కేవలం 14% మంది రైతులకు మాత్రమే మద్దతు ధర లభిస్తున్నట్లు ప్రభుత్వం పార్లమెంట్‌లో ఇటీవల తెలిపింది. దయాదాక్షిణ్యాలపై, పరోక్షంగా కమిషన్ ఏజెంట్‌పై ఆధారపడి ఉన్నారు. ఈ వ్యవస్థ తమకు లాభదాయకంగా ఉంటే నేడు రైతులు వీధులలోకి రావాల్సి వచ్చి ఉండెడిదికాదు. 'భారత రత్న' ప్రకటించిన స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అనుసరించే మద్దతు ధరను చట్టబద్ధంగా అందించమని కోరుతు న్నాను. ఆ విధంగా చేయడంతో ప్రభుత్వం చెబుతున్న మద్దతు ధర అందుబాటులో లేని 86% మంది రైతుల ఆదాయం పెరుగుదలకు దారితీస్తుంది.

# జ్ఞానాన్ని పంచేది గ్రంధాలయమే...

- జ్ఞాన యజ్ఞాన్ని అందరికీ పంచాలని
- ఆచార్య కూరెళ్ల విఠలాచార్య అభిమతమం
- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్
- హాజరైన జిల్లా కలెక్టర్ జెండగే హనుమంతు కొడింబా, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్
- సాయి సభా మందిరం ప్రారంభం





భువనగిరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): జ్ఞానాన్ని పంచేది గ్రంధాలయమని, జ్ఞాన యజ్ఞాన్ని అందరికీ పంచాలన్నదెన్ఆచార్య కూరెళ్ల విఠలాచార్య అభిమతమని, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కూనూరు లక్ష్మణ్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో ఆచార్య కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయంలోని సాయి సభా మందిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక పని చేయాలంటే ఎంత కష్టమో అందరికీ తెలుసని, అలాంటిది



గ్రంథాలయాన్ని ప్రారంభించే బృహత్కర్యాన్ని విఠలాచార్య ప్రారంభించి సఫలీకృతులయ్యారని, కర్త కర్మ క్రియ అంతా వారేనని అన్నారు. గ్రంథాలయాల ఏర్పాటు వంటి మంచి కార్యక్రమాలు సమాజానికి చాలా కావాలని, 60 ఏళ్ల కిందనే వారు పుస్తక ప్రాముఖ్యతను గమనించి గ్రంథాలయాలను ప్రారంభించాలని అనుకున్నారని, అక్షరాస్యత పెంచాలని వారి ఉద్దేశమని అన్నారు. రాజా రామ్మోహన్ రాయ్ లాంటి సంఘ సంస్కర్తలు గ్రంథాలయాలు లేకపోతే విద్య లేదని, సమాజానికి ఉపయోగం లేదని గ్రహించి స్వాతంత్ర ఉద్యమంతోపాటు గ్రంథాలయాల ఉద్యమాలు కూడా సమాంతరంగా నడిపారని అన్నారు. రాష్ట్రంలో 1892 లో హైదరాబాద్ అఫజల్ గంజ్ లో మొదటి గ్రంథాలయం ప్రారంభమైందని, 1901 లోని కోఠి లోని శ్రీకృష్ణదేవరాయ లైబ్రరీ, 1943 లో ఆంధ్ర ఆంధ్ర సరస్వతి వారి లైబ్రరీ ప్రారంభమై ప్రజలకు ఎంతో మేలు చేకూర్చాయని, వట్టికోట ఆల్వార్ స్వామి,





హైకోర్టు న్యాయమూర్తి మరియు జిల్లా కలెక్టర్ సన్మానం

స్వామి రామానంద తీర్థ వంటి ప్రముఖులు గ్రంధాలయోద్దారణకు కృషి చేశారని, వారి బాటలోనే విఠలాచార్య గారు పుస్తకం విలువ తెలిసి 1984 లో వెల్లంకి గ్రామంలో గ్రంథాలయాన్ని ప్రారంభించారని, జ్ఞానం అందరికీ పంచాలనేది వారి కోరిక అని అన్నారు. వారికి పల్లెలు అంటే ఎంతో ఇష్టమని, అందుకే ఎల్లంకి గ్రామాన్ని పట్టుకొని ఉన్నారని, నగరాలలోని వారు ఊర్లలోకి రావాలని, గ్రామాలలోని గ్రంథాలయాలలో చదువుకోవాలని వారు ఆనాడే చెప్పారని అన్నారు.
వారు ఇప్పటివరకు 30 పుస్తకాలు రాశారని, క్రమశిక్షణ, హార్డ్ వర్క్ వారి ఆరోగ్య రహస్యమని అన్నారు. భారత ప్రధానమంత్రి స్వయంగా మన్ కీ బాత్ లో విఠలాచార్య గురించి ప్రస్తావిస్తూ గ్రంథాలయాల ఏర్పాటుకు, పుస్తకాల సేకరణకు చేస్తున్న కృషిని వివరించారని అన్నారు. చివరికి పద్మశ్రీ కూడా వారిని వరించిందని, పద్మశ్రీ వెల్లంకి గ్రామానికి వచ్చిందని, వచ్చే ఏప్రిల్ మాసంలో ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల పద్మశ్రీ అందుకుంటారని, ఇది వెల్లంకికే కాదు అందరికీ





కూరెళ్ళ కి ఘనంగా సన్మానం

గర్వకారణమని అన్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రకటించిన పద్మశ్రీ పురస్కారాలలో మన జిల్లాకు రెండు పద్మశ్రీలు వరించాయని, చదువడం పైన ప్రేమను పెంచినందుకు కూరెళ్ల విఠలాచార్య కి, భగవద్గీతను బంజారా భాషలో వ్రాసినందుకు డాక్టర్ కేతావత్ సోమలాల్ కి రావడం అందరికీ గర్వకారణమని అన్నారు. కూరేళ్ల విఠలాచార్య సమాజానికి ఏదో చేయాలనే దృక్పథం, నిరంతర కృషి వలన అవార్డులు వస్తున్నాయని, నిజజీవితంలో వారిలాగా సాధారణంగా



వేదిక ముందు సభ ప్రాంగణం లో



పుస్తక పఠనం అవిష్కరణ చేస్తున్న దృశ్యం

బ్రతకడం అందరం నేర్చుకోవాలని అన్నారు. ప్రస్తుతం దూసుకుపోతున్న యుగంలో గ్రంథాలయం స్థాపన గొప్ప విషయని, రీడింగ్ అలవాటుకు అందరం కృషి చేయాలని, ఇలాంటి కార్యక్రమాలకు సార్థకత ఉంటుందని అన్నారు. జస్టిస్ కె.లక్ష్మణ్, డాక్టర్ విఠలాచార్యల గురు శిష్య బంధం ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఉన్నత స్థానాలకు చేరిందని అన్నారు. విఠలాచార్య ఆకాంక్షలు అందరం విజయవంతం చేయాలని, చదవడంలోని గొప్పతనాన్ని గ్రహించాలని అన్నారు.
డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా రెండు మూడు ఏళ్లకైనా ఒకసారి అందరం పల్లెకు రావాలని, పల్లెలో పుట్టినందుకు ఎంతో కొంత పల్లెటూర్లకు సేవ చేయాలని, నాకు వచ్చిన అవార్డులు పల్లెటూరికే అంకితమని, నా ఆస్తి గ్రంథాలయమే అని అన్నారు. నాకు మంచి శిష్యులు ఉన్నారని, నా గ్రంథాలయంలోని పుస్తకాలు వాటంతట అవే వచ్చాయని, సాహితీ మిత్రులు ఇచ్చారని అన్నారు. ఇది ఒకరితో అయ్యేది కాదని అందరం కలిస్తేనే నెరవేరుతుందని, రాష్ట్ర



ప్రసంగిస్తున్న డాక్టర్ కూరెళ్ళ విఠలచార్యులు

ప్రభుత్వం నాకు ప్రకటించిన 25 లక్షలకు మరో 25 లక్షలు జోడించి గ్రంధాలయాల కృషికి వెచ్చిస్తానని అన్నారు.
ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ మాట్లాడుతూ నేను పుట్టిన చల్లగరిగ గ్రామంలో గ్రంథాలయాన్ని నిర్మిస్తున్నానని, నా సినీ జీవితం లోని సాహితీ ప్రక్రియకు గ్రంథాలయమే కారణమని, నా పాటకు మూలం నా ఊరు నా గ్రంథాలయమే అన్నారు. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య, రచయితలు, కవులు సాహితీ ప్రియులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.




# సాహితీవేత్తల కృషి ప్రశంసనీయం




## - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రశంస

రామన్నపేట మండల వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ సాహీతీవేత్త కూరెళ్ల విఠలాచార్య ఏర్పాటు చేసిన గ్రంథాలయం నూతన భవనం ని ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూరెళ్ల విఠలాచార్య వృద్ధాప్యంలో సాహిత్య రంగంతో పాటు సామాజిక రంగానికి సేవ చేయటం గర్వించదగ్గ విషయమన్నారు. అక్షర



జ్ఞానం పెంపొందించాలనే లక్ష్యంతో సోంత ఇంటినే గ్రంథాలయంగా మార్చడం ప్రశంసనీయం అన్నారు. దేశ అత్యున్నత పురస్కారం పద్మ శ్రీ లభించడం చాలా అభినందనీయం అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కవులు, సాహితీ వేత్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్లో నెగ్గిన అవిశ్వాస బలనిరూపణ

**20మంది కార్పొరేటర్లు అవిశ్వాసానికి ఓటు**
**- తీవ్ర ఉత్కంఠకు... ఊపిరిపీల్చుకున్న జవహర్ నగర్ ప్రజలు**
**- భారీ బందోబస్తు మధ్య బస్సులో వచ్చిన కార్పొరేటర్లు**



జవహర్ నగర్, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): జవహర్ నగర్ కార్పొరేషన్లో మేయర్ కావ్యపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. భారీ బందోబస్తు నడుమ కార్పొరేటర్లు బస్సులో వచ్చి నేరుగా కార్పొరేషన్ కార్యాలయంలోకి వెళ్ళి అవిశ్వాస ప్రక్రియలో పాల్గొన్నారు. సోమవారం జవహర్నగర్ మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వెంకట ఉపేందర్రెడ్డి సమక్షంలో అవిశ్వాస కార్యక్రమం నిర్వహించారు. 20మంది కార్పొరేటర్లు మేయర్ కావ్యకు వ్యతిరేకంగా చేతులెత్తి బలనిరూపణ చేశారు. మేయర్ కావ్యకు అనుకూలంగా ఉన్న 7మంది కార్పొరేటర్లు అవిశ్వాసంలో పాల్గొనకుండ బయటకు వచ్చారు. దీనికి ఆమోదం తెలిపిన అధికారి ఎన్నిక ప్రక్రియనంతటిని కలెక్టర్కు విన్నవిస్తానని తెలిపారు. అవిశ్వాసం అనంతరం కార్పొరేటర్లు అదే బస్సులో బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్మాహన్రెడ్డి, కాప్రా తహశీల్దార్ సుచరిత, ఆర్వో ప్రభాకర్ యాదవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్రెడ్డి, జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం, ఎస్సైలు అనిల్ కుమార్యాదవ్, అనిల్కుమారెడ్డి, లక్ష్మణ్, మున్సిపల్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యకు తరలి వెళ్లిన బిజెపి నాయకులు

**- ప్రత్యేక పూజలో పాల్గొన్న పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము**




పెబ్బేరు, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): అయోధ్యలో బాలరాముడిని దర్శించుకునేందుకు వనపర్తి పట్టణ బిజెపి నాయకులు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రం నుండి తరలి వెళ్లారు. అయోధ్యకు వెళ్లే వాహనాలకు వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ప్రత్యేక పూజలు చేసి సాగనంపారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి బంగారు శృతి ని గెలిపించాలని ఆ రాముని ఆశీస్సులు తీసుకొని రావాలని కోరినారు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో వనపర్తి అసెంబ్లీ నుండి 192 మంది కార్యకర్తలు రాముని అభిమానులు బయలుదేరినారు. అయోధ్య యాత్ర నిర్విఘ్నంగా పూర్తి చేసుకొని తిరిగి రావాలని ఆకాంక్షించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంలో గత పదేళ్లలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, 370 ఆర్టికల్ రద్దు, త్రిపుల్ తలాక్, అయోధ్య రామ మందిరం మోడీ వల్లనే సాధ్యమైనదని అన్నారు. జాతీయ రహదారులు, వందేభారత్ రైళ్లు, రైల్వేలు మోడీ ప్రభుత్వం లో ఎంతో అభివృద్ధి చెందాయని, స్థిరమైన ప్రభుత్వం ఉన్నందువల్లనే దేశం అభివృద్ధి సాధ్యమైందని, దీనికి కారణమైన నరేంద్ర మోడీ మూడవసారి ప్రధాని కావడానికి అయోధ్య బాల రాముడు ఆశీస్సులు అందించాలని దేవుని కోరారు. పీఎం రాము, రామ్ రెడ్డి, మధు రెడ్డి బక్క శీను, అయోధ్యకు బయలుదేరినారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బాసనేట్టి శ్రీనివాసులు, బిజెపి జిల్లా కార్యదర్శి సిత్తారి ప్రభాకర్, పూతలపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నీరు విడుదల చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యం

**- సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయకపోతే రైతులు నష్టపోతారు**



నేరేడుచర్ల, ఫిబ్రవరి 19 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల లోని సిపిఐ ధూళిపాల ధనుంజయ నాయుడు కార్యాలయం ప్రజాభవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ ఇప్పటికే 30% బోర్లు ఎండిపోయాయని, ఇప్పటిదాకా చెరువుల్లో కొద్దో గొప్పో నీరు ఉండటం వల్ల బోర్లు పోశాయని, ఇప్పుడు ఆయకట్టులో ఉన్న చెరువులన్నీ పూర్తిగా ఎండిపోయాయని అందువల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు పోయడం లేదని ముఖ్యంగా నిన్నటి నుంచి బోర్లు పూర్తిగా వైఫల్యం చెంది రైతాంగాన్ని కలవరానికి గురి చేస్తున్నాయని, రైతాంగం ఒక్కొక్క ఎకరానికి 30 వేల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టి తీరా మరో 15 రోజుల్లో కోతలు మొదలుకానున్న ఈ సమయంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులకు కడగండ్లు మిగిల్చే ప్రమాదం పొంచి ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ లో 510 ఫీట్లమేర నీరు ఉన్నందున ఆయకట్టు ప్రాంతానికి ఒక తడి నీరు విడుదల చేసి ఈ ప్రాంతంలోని చెరువులను నింపితే మనుషులకు,పశువులకు తాగు నీటితో పాటు సాగునీరు అందుబాటులోకి వస్తుంది అని, నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాల్లో పశువులకు నీరు దొరకడం లేదని 2000 సంవత్సరంలో వచ్చిన నీటి ఎద్దడి ప్రమాదంమళ్లీ కనపడుతున్నదని ప్రభుత్వం తక్షణమే స్పందించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఆయనతో పాటు మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, తదితరులు ఉన్నారు.

# సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు కి వినతి పత్రం

**- పెంచికల్ దిన్న చెరువు అన్యకాంతం అవుతుంది**



నేరేడుచర్ల, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): మండలంలోని పెంచికల్ దిన్న గ్రామ ఊర చెరువు అన్యక్రాంతం అవుతుందని స్సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వ్నట్కూరి భార్గవ్ సైదులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్నట్కూరి భార్గవ్ సైదులు మాట్లాడుత్తు పెంచికల్ దిన్న గ్రామలో ఊర చెరువు దాదాపు 150 ఎకరాలు ఉన్న ఊరచెరువు చుట్టు ప్రక్కల పొలాలా వారు (వ్యవసాయ దారులు) అట్టి భ్హుమిని తరచు కలుపుతు కబ్జా కు పాలుపడుతున్నారని ఆయన అన్నారు. ఆ ఊర చెరువు క్రింద దాదాపుగా 170 ఎకరాలు సాగు భ్హుములు ఉన్నాయని ఆ భ్హుముల య్నొక్క సన్న చిన్న కారు రైతుల వ్యవసాయం ఆ ఊర చెరువు పై ఆదారపడి ఉన్నారని ఆ చెరువు య్నొక్క నీటి ప్రవాహమే వారి వ్యవసాయనికి వారి జీవనాదారం అని ఆయన అన్నారు. ఆ చెరువుకు చుట్టు ప్రక్కల వ్యవసాయ దారులు తరచు కబ్జాకు గురి అవుత్ను చెరువును అన్యాక్రాంతం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారుల నుండి ఆ ఊర చెరువును కాపాడి రెవెన్యూ రికార్డుల ప్రకారం వాస్తవ భ్హుమిని మరియు గ్రామంలోని రైతులను కాపాడవలెనని ఆయన జిల్లా కలెక్టర్ ని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సుంకర వెంకటేశ్వరరావు, సిరికొండ కృష్ణ, నాయిని సైదులు, సిద్దపంగ సైదులు, సిద్దపంగ శ్రీను, కందుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక

**- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఆర్ఎంపి,పి ఎమ్ పి వైద్యుల సమావేశం**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఆర్ఎంపి,పి ఎమ్ పి వైద్యుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అశోక్ ఉక్కుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ ఉక్కుల మాట్లాడుతు తెలంగాణ లో అన్ని జిల్లాలో ఆర్ఎంపీ మిత్రులపై జరగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. అలాగే ఆర్ఎంపీ మిత్రులకు రక్షణ కల్పించే విధంగా ఆర్ఎంపీ వ్యవస్థ ను కాపాడుకుందాము అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పీటర్, మంచాల మండల అధ్యక్షుడు డాక్టర్ జంగీర్, యాచారం మండల అధ్యక్షుడు డాక్టర్ మంద మహేందర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సామ నిరంజన్, తుర్క యాంజల్ అధ్యక్షుడు డాక్టర్ సి రామకృష్ణ, డాక్టర్ మోహన్ చారి, ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షుడు డాక్టర్ ఖాజా ఖాన్, డాక్టర్ యూనిస్, హయత్నగర్ మండల అధ్యక్షుడు డాక్టర్ విప్ప వెంకటేశ్వర్లు, డాక్టర్ శంకర్, డాక్టర్ నర్సింహగౌడ్, డాక్టర్ హిరలాల్, డాక్టర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# మా నీటికొరత తీర్చేదేవరు

**- వేసవికాలం రాకముందే నీటికొరత**
**- ట్యాంకర్ దగ్గర బారులు తీరిన ప్రజలు**
**- పటించుకొని ప్రత్యేక అధికారులు**
**- నిరూపయోగం గా ఉన్న మిషన్ భగీరథ ట్యాక్**
**- నీటి సమస్యపై పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు**
**- జానపహాడ్ చెరువు తండ లలో నీటికోసం అలాడుతున్న జనం**





పాలకవీడు, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): గత పది రోజుల నుంచి తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతుంటే స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు అన్ని చెరువు తండా జాన్ పహాడ్ కల్మెట్ తండా వాసులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు ప్రత్యేక అధికారులకు ఈ సమస్య తెలిసినప్పటికీ ఏ మాత్రం పట్టించుకోవట్లేదు ఎవరికి చెప్పాలో తెలియట్లేదు అన్ని వాపోతున్నారు.

**అక్కరకు రాని మిషన్ భగీరథ ట్యాక్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగిరథ పథకం జానపహాడ్, కల్మెట్ తండా చెరువు తండా వాసుల దాహం తీర్చలేకపోతోంది. కృష్ణ తీర ప్రాంతమే అయినా వారి తాగునీటి కష్టాలు తీరడంలేదు. వేలాది రూ.కోట్లను ఖర్చు చేసినా తండా వాసుల తిప్పలు తప్పడంలేదు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత ముదిరితే తమ పరిస్థితి ఏంటని గిరిజనలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాల నుంచి తమకు నిధులు రావడంలేదని, అవి వస్తే జనాలకు తాగునీటిని ఎలాగైనా అందిస్తామని ప్రజా ప్రతినిధులు అంటున్నారు. అధికారులు ఇప్పటికీ ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపడంలోనే నిమగ్నమయ్యారు. వారు జనాల సమస్యను తీర్చుతారో తెలియడంలేదు.

**పటించుకొని సంబందించిన అధికారులు**

పాలకవీడు మండలంలో కొన్ని గ్రామాలలో వేసవికి ముందే తాగు నీటి ఎద్దడి మొదలైంది. గ్రామాల్లో తాగు నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కృష్ణా నది పక్కనే ఉన్నా మండలంలోని పలు గ్రామాల్లో నీటి సమస్య నెలకొంది. గత ఏడాది వర్షాలు కురపకపోవడంతో భూగర్భజలాలు అడుగంటాయి. బోర్ల నుంచి నీరు రావడంలేదు. ట్యాంకర్ల ద్వారా నీరందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడంలేదు. దీంతో ప్రజలు రోడ్డెక్కుతున్నారు. ఉన్నతధికారులు గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్న ఆ దిశగా అడుగులు ముందుకు పడకపోవడం, అధికారుల మాటలు పేపర్ ప్రకటనలకే పరిమితం కావడంతో గ్రామాల్లో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రజలు తాగునీటి కోసం రోజూ తిప్పలు పడుతున్నా మండల ఆఫీసర్లు పట్టించుకోవడం లేదు. కోట్లాది నిధులతో నిర్మించిన పథకం ఉండి కూడా గుక్కెడు నీటి కోసం జానపహాడ్ పలు తండా వాసులు పుట్టెడు కష్టాలు పడుతున్నారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కూడా వారి తాగునీటి అవసరాలు తీర్చలేకపోతోంది. ప్రతీ ఇంటికి 100 లీటర్ల నీటిని ఇస్తున్నాథున్న పాలకుల ప్రకటనలు నీటి రాతలే నని తేలిపోయింది. మండంలోని జానపహాడ్ కల్మెట్ తండా చెరువు తండా గ్రామ కు తాగునీరు అందడం లేదు. మిషన్ భగీరథ నీరు రాక ఓవర్ హెడ్ ట్యాంకులు, ట్యాపులు నిరుపయోగంగా మిగిలాయి.



# సామాజిక కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావాలి

**- యువతలో ఐక్యమత్యం సోదరభావం ఏర్పడడానికి క్రీడలు దోహదం**
**- ఆరుట్లలో వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా క్రికెట్ పోటీలు**
**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



మంచాల, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): సామాజిక కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం అవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆరుట్ల గ్రామంలో జరిగే శ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీల కరపత్రాన్ని యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దాసరమోని అశోక్ ఆధ్వర్యంలో సోమవారం రోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీల్లో గ్రామంలోని క్రీడాకారులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని క్రీడల వల్ల యువత లో సేవాభావం, సోదరభావం ఐక్యమత్యం ఏర్పడుతాయని అని అన్నారు. క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కల్గుతాయని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆరుట్ల ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాషా, దాసరామోని రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసయ్య గౌడ్, సాతిరి ఎల్లేష్, మార సురేష్, డాక్టర్ దశరథ, మాధగోని జంగయ్య, ఎన్నిద్దుల సురేష్, మాణిపాటి వెంకటేష్, చంద్రకాంత్ నాయక్, బుట్టి కృష్ణ, ఆమంచ కృష్ణ, రావుల యాదయ్య, చెనమోని శంకర్, మంకు ప్రవీణ్, రావుల రాఘవ, వేదిరే సికిందర్ రెడ్డి, రావుల నాగరాజు, ధన్నే మహేష్, పంబాల శివ, జిలమోని శ్రీను, కిషోర్ రాయుడు, చీమర్ల గణేష్, పంభాల శ్రవణ్, ఇంద్రోజు సాయి, వికాస్ చారి, లింగస్వామి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మాతరం యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి



నేరేడుచర్ల, ఫిబ్రవరి19(తీన్మార్ న్యూస్): శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని నేరేడుచర్ల ప్రధాన కూడలి వద్ద శివాజీ చిత్రపటానికి పలువురు ప్రముఖులు రాజకీయాలకతీతంగా పూలమాల వేసి శివాజినీ కొనియాడారు. ఈ సందర్భంగా మాతరం యూత్ అధ్యక్షులు జింకల భాస్కర్ మాట్లాడుతూ శివాజీ మొగలుల సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి హిందూ సామ్రాజ్యాన్ని జయించిన మరాఠా వీర యోధుడు అని కొనియాడారు. శివాజీ జయంతి వేడుకలను ప్రభుత్వమే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. శివాజీ చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో హిందుపరిరక్షణ సమితి అధ్యక్షులు పాల్వాయి రమేష్, ధనుంజయ నాయుడు బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రాపోలు నవీన్ కుమార్, యారవ సురేష్,సాయి, శంకర్ రెడ్డి, కొణతం నాగిరెడ్డి వెన్నం సురేష్, చారగుండ్ల సైదులు, పార్ధనబోయిన విజయ్, చిలకరాజు శ్రీను, కాల్వ సైదులు, కాలం నాగయ్య, అనిల్, మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు



పెబ్బేరు, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలంలోని బూడిదపాడు గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను (TS33DTR5535) TS32E4716 ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం తెల్లవారుజామున 3గంటలకు కానిస్టేబుల్ వెంకట్రాములు, కృష్ణ నాయక్ పెట్రోలింగ్ డ్యూటీ చేస్తుండగా, గ్రామ శివారులో బూడిదపాడు స్మశాన వాటిక నుంచి ట్రాక్టర్ ఇసుకతో గ్రామం వైపు వస్తున్నట్లుగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతి పత్రాలు లేవని గుర్తించినట్లు తెలిపారు. విచారించగా ట్రాక్టర్ బూడిదపాడు గ్రామానికి చెందిన డ్రైవర్ గుజ్జుల మోహన్, రాజేందర్ అని తేలిందని, కృష్ణానది నుంచి అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

# జాలలో శివాజీ జయంతి వేడుకలు

**- శివాజీ చరిత్ర భారతదేశానికి దిక్సూచి**
**- గుంటి మధుసూదన్ రెడ్డి**



రాజాపేట, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): చత్రపతి శివాజీ చరిత్ర భారతదేశానికి దిక్సూచి అని తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి లు అన్నారు. సోమవారం రాజాపేట మండలం, జాల గ్రామ పంచాయతీ వద్ద చత్రపతి శివాజీ జయంత్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుని జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధముల నరసింహులు, కొల్లూరు శ్రావణ్, కొల్లూరు రమేష్, వార్డు సభ్యులు, వీఆర్ఏ, వీఆర్ఏ పున్రాజు సింగ్, మాల మహానాడు మొన్న కిష్టయ్య, వార్డ్ సభ్యులు మొగిలి వెంకటయ్య, మల్లేశం, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, కారోబార్ నరసింహులు, దొమ్మాట వినయ్, మంగోలు జాలయ్య, ఎండి రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా మహిళా ఇన్విటేషన్ కబ్బడి

## పోటీలు ప్రారంభించిన జిల్లా ఎస్పి





గరిడేపల్లి, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): ఆల్ ఇండియా మహిళా ఇన్విటేషన్ కబ్బడి పోటీలును జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డ్ సోమవారం సాయంత్రం ప్రారంభించిచారు. ఈ సందర్బంగా ఆయన జోతి ప్రజల్వన చేసి పోటీలను ప్రారంభించిన ఆయన పోటీలు నిర్వహిస్తున్న సుందరి నాగేశ్వర్ రావు ను అభినందిచారు. అనంతరం ఆయన మాట్లాడుతు క్రీడలు నిజ జీవితంలో ఎంతో మేలు చేస్తాయని ఆయన తెలిపారు. అనంతరం బెంగళూర్, ఢిల్లీ జట్టుల మద్య మ్యాచును ప్రారంభించారు.

# మద్యం అక్రమ టెండర్ల విషయంలో ఎక్సైజ్ అధికారులకు తప్పుడు వివరాలు చెప్పిన నిర్వాహకులు



రాజాపేట, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం చిన్న మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా మద్యం విక్రయం అక్రమంగా టెండర్లు చేపట్టిన నిర్వాహకులు సోమవారం విచారణకు వచ్చిన ఎక్సైజ్ సీఐ దీపికకు తప్పుడు వివరాలను నిర్వాహకులు తెలిపారు. ఇటీవల అనధికారికంగా మద్యం విక్రయం అక్రమ టెండర్లు నిర్వహించి చివరకు ఇద్దరు వ్యక్తులలో ఒకరైన ఎక్కువ పాట పాడిన వ్యక్తికి 45 వేల రూపాయలకు మద్యం విక్రయించేందుకు అనుమతిచ్చారు. ఎక్సైజ్ అధికారులు జోలికి రాకుండా చూసుకుంటా మని జాతర నిర్వాహకులు హామీ ఇచ్చారు. అట్టి డబ్బులను సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద నీటి ట్యాంకును నిర్మించుకునేందుకు వెచ్చిస్తామని నిర్వాహకులు మద్యం టెండర్దారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. తాము డబ్బులు తీసుకోవడం లేదని ఎలాంటి టెండర్లు వేయలేదని నిర్వాహకులు అధికారులను బుకాయించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అక్రమ మద్యం టెండర్ల విషయంలో విచారణ చేపట్టిన ఆలేరు ఎక్సైజ్ సిఐ దీపిక మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో జాతరకు కొనసాగేందుకు మహిళలు జాతరణలో పాల్గొనేందుకు మద్యం విక్రయించకూడదని ఆదేశాలు చేసినట్లు తెలిపారు. ఒకవేళ మధ్యాహ్నం విక్రయిస్తే సంబంధిత ఆధారాలను తమకు తెలియజేస్తే వెంటనే నిర్వాహకులపై మద్యం విక్రయించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వేల మంది పాల్గొని జాతరలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయించకూడదని దీపిక హెచ్చరించారు.

# పింఛన్ ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి



యాచారం, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): యాచారం మండలం మాల్ గ్రామానికీ చెందిన గడ్డం యాదిరెడ్డి పింఛన్ ఇప్పించాలని ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కి సోమవారం రోజు తన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసారు. వికలాంగుల పించన్ కొరకు గత ప్రభుత్వములో ఎన్నో సార్లు దరఖాస్తులు ఇచ్చిన పించిన్ రాలేదు అన్నారు. అందుకే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసి పించిన్ కొరకు విన్నవించడం జరిగింది అన్నారు. అలాగే మల్ రెడ్డి రంగారెడ్డి తప్పకుండ పించిన్ ఇప్పిస్తా అని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ యాచారం మండల్ బిసి సెల్ అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్, ఎస్ సి సెల్ అధ్యక్షులు చిన్నోళ్ల మల్లేష్, బిసి సెల్ ఉపాధ్యక్షలు శివలింగచారి, మాల్ గ్రామశాఖ ఉపాధ్యక్షులు అండెకర్ రవి, మాల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలమోని రామలింగం, దేరంగుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన నిర్ణయం హర్షణీయం

**- తెలంగాణ టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్**



పెబ్బేరు, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో బీసీ కుల గణన తీర్మానం చేయడం హర్షణీయమని తెలంగాణ టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ అన్నారు. ఈ సంధర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ బీసీ కుల గణన బీసీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తోనే బీసీ కుల గణన సాధ్యమైందన్నారు. కేంద్రం కూడా దీనికి ఆమోదం తెలిపితే బీసీ రిజర్వేషన్లు పెరిగే అవకాశాలుంటాయని తెలిపారు. 2014 ఆగస్టు లో మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ సమగ్ర కుటుంబ సర్వే చేసి ఆ లెక్కలు వెల్లడించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగానే రాష్ట్రంలో కుల గణనకు అసెంబ్లీలో తీర్మానం చేసిందని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసిన మొదటి రోజే ప్రగతి భవన్ కు పేరు మార్చి మహాత్మ జ్యోతిరావు పూలే పేరు పెట్టడం సంతోషకరమన్నారు.

# యాదాద్రి మేడారం చల్లూరు తల్లులను దర్శించుకున్న ప్రముఖులు





రాజపేట, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర అమ్మవార్లను సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.
గోశాల ఇన్చార్జి అగర్వాల్, యాదగిరిగుట్ట రూరల్ సీఐ వేణుగోపాల్, రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్లు చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, గొల్లపల్లి రామ్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం మండల అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, పల్లె నర్సింలు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మక్క సారక్క గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు వారిని గౌరవంగా సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ 394వ జయంతి



పెబ్బేరు, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): పెబ్బేరు పట్టణ కేంద్రంలో చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆజాద్ యువజన సంఘం ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాలు రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని చత్రపతి శివాజీ కి జై అంటూ పెబ్బేరు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

# రాజపేటలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



రాజపేట, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): మండల కేంద్రమైన రాజపేట లో సోమవారం చత్రపతి శివాజీ 394వ, జయంతి సందర్భంగా రాజపేట లో శివాజీ జయంతి, చత్రపతి యువసేన యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉట్కూరి అశోక్ గౌడ్, దాచేపల్లి రాజు, గౌటే లక్ష్మణ్, ఎర్రగోకుల జస్వంత్, నెమిలే మహేందర్ గౌడ్, చల్మలపల్లి లక్ష్మణ్, కాయితి బాల్ రెడ్డి, రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి, గ్రామ యువకులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ మహరాజ్ విగ్రహఆవిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల





రాజాపేట, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, పాముకుంట గ్రామంలో సోమవారం శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా శివాజీ మహరాజ్ విగ్రహవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.పౌరుషానికి ఆత్మాభిమానానికి, ప్రతీక శివాజీ మహరాజ్ అన్నారు. భారత మాత ముద్దుబిడ్డ శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో హిందు బంధువులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యానికి, పోరాటానికి మారుపేరు ఛత్రపతి శివాజీ మహారాజ్

**- బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**
**- ఉప్లూర్ లో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ**


కమ్మర్ పల్లి: ఛత్రపతి శివాజీ మహారాజ్ అంటే ఓ ధైర్యానికి, పోరాటానికి, వీరత్వానికి మారుపేరు అని రాష్ట్ర మాజీ మంత్రి, బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్లూర్ గ్రామంలో విగ్రహ దాత వేముల ప్రశాంత్ రెడ్డి అందించిన ఆర్థిక సహాయంతో అవారి పటేల్ సంఘం సభ్యులు, గ్రామ యువకుల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా విగ్రహాన్ని ఆవిష్కరించి, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ అంటే ఉదయానికి పోరాటానికి వీరత్వానికి మారుపేరు అన్నారు.ఆ రోజుల్లో మొఘాలులు భారతదేశాన్ని ఆక్రమించుకుంటూ, తమ సామ్రాజ విస్తరణ చేస్తున్న సమయంలో మొదటి హిందూ రాజుగా వారి సామ్రాజ విస్తరణ అడ్డుకొని వారితో విరోచితంగా పోరాడి యుద్ధం చేసిన వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ 50 సంవత్సరాలు జీవిస్తే 27 సంవత్సరాలు మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా యుద్ధాలు చేసి 300 కోటలు జయించిన మహావీరుడు అని కొనియాడారు.
చత్రపతి శివాజీ మహారాజు వీరత్వానికి స్ఫూర్తిగా విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మొత్తం భారతదేశంలో మొగల్ సామ్రాజ విస్తరణను అడ్డుకున్న మొట్టమొదటి రాజుగా చత్రపతి శివాజీ మహారాజ్ అయినందున భారతదేశంలోని అందరి రాజులు శివాజీ మహారాజ్ కు చత్రపతి అని బిరుదుని ఇచ్చారన్నారు. చత్రపతి అంటే నాయకుడని మేము చేయలేకపోయిన మొగల్ సామ్రాజ విస్తరణను మీరు అడ్డుకున్నందుకు మీరు చత్రపతి అని బిరుదుని ఇచ్చారన్నారు. చత్రపతి శివాజీ మంచి లౌకిక పాలకుడని, ప్రజలందరినీ సమానంగా చూసిన గొప్ప వ్యక్తి అన్నారు. మొగల్ రాజ్యాన్ని వ్యతిరేకించాడు తప్ప, ప్రజల్లో తారతమ్యాలను చూడలేదన్నారు. భారతదేశంలో ప్రజలు ఎక్కడున్నా తమ ప్రజలే అని భావించి పాలన చేసిన గొప్ప వ్యక్తి చత్రపతి శివాజీ అన్నారు. అఖండ హిందూ సామ్రాజ స్థాపనకు పూనుకోవాలని, భారత దేశంలోని మొగల్ సామ్రాజ్య విస్తరణకు వ్యతిరేకంగా మిగతా రాజులకు పిలుపునిచ్చిన యోధుడు, ధీరుడు కాబట్టే ఈరోజు చత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశంలో అన్ని పల్లెల్లో, గ్రామాల్లో యువకులకు ఆదర్శంగా నిలిచాడు అన్నారు. అనంతరం గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ పురస్కరించుకొని గ్రామస్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు అనిల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వారి మురళి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బద్దం రమేష్ రెడ్డి, నాయకులు అవారి గంగారెడ్డి, వారి పటేల్ సంఘం సభ్యులు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఐ శంకర్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమార్పీఎస్ నాయకులు



యాచారం, ఫిబ్రవరి 19(తీన్మార్ న్యూస్): యాచారం మండలం సిఐ శంకర్ కుమార్ ని ఎమార్పీఎస్ సీనియర్ నాయకులు సోమవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు సిఐతో పలు విషయాలపై చర్చించారు. యాచారం మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ఎమార్పీఎస్ తరపున అన్ని రకాలుగా పోలీస్ శాఖ వారికి సహకరిస్తామని అన్నారు. అనంతరం సిఐ శంకర్ కుమార్, మాట్లాడుతూ, చట్టాల పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని వారిని కోరారు. ఈ యొక్క కార్యక్రమములో మొండి గౌరెల్లి తాజా మాజీ సర్పంచ్ బండిమీది క్రిష్ణ మాదిగ, బోడ క్రిష్ణ, జోగు క్రిష్ణ, కాళ్ళ జంగయ్య, చింతుళ్ళ సాయిలు, జోగు అంజయ్య, కంబాలపల్లి సాయిలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, మూలి మహేష్, మహ్మద్ సలీం, తధితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సైదిరెడ్డి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సోమవారం రోజు సైదిరెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలం లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సేంద్రియ వ్యవసాయంతో పోషకాలు మెండు



తూములూరు(కొల్లిపర): విచక్షణారహితంగా రసాయన ఎరువుల వాడకంతో.. భూమిలో పంటలకు కావాల్సిన పోషకాలు అందుబాటులో లేక సమతుల్యత లోపించి, ద్వితీయ సూక్ష్మ పోషక లోపాలు పంటల్లో కనిపిస్తున్నాయని గుంటూరు జిల్లా లాంఫాం అసోసియేట్ డైరెక్టర్ డాక్టరు జీవీఎన్ ప్రసాద్ రావు అన్నారు. వీటిని అధిగమించడానికి సేంద్రియ వ్యవసాయ పద్దతులు మేలని ఆయన సూచించారు. మండలంలోని తూములూరు గ్రామంలోని రేణుకదేవి ఆలయ కల్యాణ మండపంలో 30 మంది బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు రైతు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గుంటూరు జిల్లాలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయంపై తమ పరిశీలనలో పెంచుకున్న అవగాహనను వివరించారు. వివిధ రకాల పంటలను స్టాల్స్‌లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టరు జీవీఎన్ ప్రసాద్ రావు పాల్గొన్నారు. విద్యార్థినులు ఏర్పాటు చేసిన వ్యవసాయ పంటల స్టాల్స్‌ను పరిశీలించారు. రైతు సదస్సులో మాట్లాడుతూ వ్యవసాయంలో సాంకేతికను ఉపయోగించుకొని దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. మేలైన వంగడాలను ఉపయోగిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. రైతు సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు వ్యవసాయ విద్యార్థినులను అభినందించారు. లాంఫాం కో–ఆర్డినేటర్ కిషోర్‌బాబు, టీఓటీ శ్రీలతా వాణి, కీటక శాస్త్రవేత్త నగేష్, మండల వ్యవసాయాధికారి కె.వెంకటరావు, ప్రకృతి వ్యవసాయాధికారి మాధవి తదితరులు రైతులకు అనేక సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం రైతులకు వ్యవసాయంపై క్విజ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఉత్తమ రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవుతు శ్రీనివాసరెడ్డి, కొండా కిషోర్‌రెడ్డి, వింతా వేణుగోపాలరెడ్డి, రైతులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# కరోనా నుంచి ప్రపంచాన్ని కాపాడిన వైద్యులు



గుంటూరు వెస్ట్: ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనాను ధైర్యంగా ఎదుర్కొని ఎందరో ప్రాణాలు కాపాడే ప్రయత్నంలో కొందరు వైద్యులు మృతి చెందడం దురదృష్టకరమని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరోనా సమయంలో మరణించిన వైద్యులకు నివాళులర్పించే కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జనవరి 30న కోవిడ్ డాక్టర్ మార్టర్స్ డేగా జరుపుకుంటున్నామన్నారు. తన కుమార్తెకు చికిత్స చేసిన వైద్యుడు కూడా ఆ సమయంలో మరణించడం తన కుటుంబాన్ని ఎంతగానో కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులు వారి ప్రాణాలనే కాకుండా కుటుంబాన్ని కూడా త్యాగం చేసి ప్రజల ప్రాణాలు కాపాడారని కొనియాడారు. సమాజం వారి సేవలను గుర్తుంచుకుంటుదని చెప్పారు. పాడి రైతుల ఆదాయాన్ని మరింత పెంచే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న పాల వెల్లువ మూడో విడత కార్యక్రమం విజయంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గురువారం నుంచి పాలసేకరణ ప్రారంభించాలన్నారు. పాల సేకరణకు ఎంపిక చేసిన పాడి వెంటనే తెరిపించాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ మోహన్‌రావు, పశుసంవర్ధక శాఖ జేడీ జేపి వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఏపీ డెయిరీ ఇన్‌చార్జి ఫణీంద్ర పాల్గొన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే గర్భస్థ లింగ నిర్ధరణ పరీక్ష కేంద్రాలను, రెన్యువల్స్‌ను సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు.

# 'రైతుల సంక్షేమమే ధ్యేయం'



పలాస: 'ఒకప్పుడు మార్కెట్ యార్డు వద్ద విత్తనా లు, ఎరువుల కోసం గంటల తరబడి నిరీక్షించే వా రు. నేడు ఆ పరిస్థితి లేదు. ఆర్‌బీకేల ద్వారా ప్రభు త్వం విత్తనం నుంచి విక్రయం వరకు అన్ని సదుపాయాలు అందిస్తోంది' అని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రూ.92లక్షలతో నిర్మించిన అధునాతన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు పైల వెంకటరావు(చిట్టి బాబు) అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందని వివరించారు. ప్రస్తుతం పలాస పీఏసీఎస్‌లో 5వేల మంది రైతులు సభ్యులుగా ఉన్నారని, రూ.29కోట్లతో టర్నోవర్ జరుగుతోందని, ఇది మరింతగా పెరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ, వైస్సార్ సీపీ సీనియర్ నాయకు డు హనుమంతు వెంకటరావు, ఉంగ సాయికృష్ణ, మందస ఎంసీసీ డొక్కర దానయ్య, వజ్రపుకొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడు మధుకేశవరావు, తహసీల్దార్ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అనువైన చోట ఇళ్ల స్థలాలు



అనంతపురం : ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్టులందరికీ అనువైన చోట ఇళ్ల స్థలాలు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ గౌతమి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల అంశంపై కలెక్టర్ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డీఆర్ఓ గాయత్రీదేవితో కలిసి జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరుపై ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ఇంటి స్థలం కోసం జిల్లాలో 335 మంది జర్నలిస్టులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇందుకు సంబంధించిన జాబితా సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి అందిందన్నారు. ఇంటి స్థలం పొందేందుకు అర్హులైన జర్నలిస్టులు రెవెన్యూ డివిజన్ వారీగా ఎందరున్నారు.. వారికి ఎంత మేర స్థలం అవసరం అవుతుంది.. ఏయే ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలం ఉంది.. ప్రైవేటు స్థలం ఎక్కడ సేకరించాల్సి వస్తుంది.. తదితర అంశాలపై యుద్ధప్రాతిపదికన పరిశీలన పూర్తి చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి అనంతపురం, గుంతకల్లు, కళ్యాణదుర్గం ఆర్డీఓలకు ఆదేశాలు ఇచ్చామన్నారు. సమగ్ర వివరాలతో నివేదికను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఇదే అంశంపై మరో వారం రోజుల్లో మలి విడత సమావేశం నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఆర్డీఓలు గ్రంధి వెంకటేష్, రాణీ సుస్మిత, డీఐపీఆర్ఓ గురుస్వామిశెట్టి పాల్గొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఐదేళ్ల అనుభవం ఉన్న జర్నలిస్టులందరికీ ఇంటి స్థలం మంజూరుకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి, భోగేశ్వరరెడ్డి, శ్రీనివాసులు కోరారు. ఐదేళ్లకు మించి అనుభవం ఉన్నప్పటికీ కొందరికి అక్రిడిటేషన్ మంజూరు కాలేదన్నారు. అర్హత ఉండీ అక్రిడిటేషన్ లేని జర్నలిస్టులకూ ఇంటి స్థలం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వైఎస్సార్‌సీపీలో 40 కుటుంబాల చేరిక



టెక్కలి : మండలంలోని లింగాలవలస పంచాయతీ సన్యాసిపేటకు చెందిన 40 టీడీపీ కుటుంబాలు టెక్కలి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. ఇటీవల తమ కుటుంబాలకు చెందిన ఓటు లేని వ్యక్తులు అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలోకి చేరినట్లు కొన్ని పత్రికల్లో వచ్చాయని, అయితే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో తమ కుటుంబాలకు ఎంతో లబ్ధి కలగడంతో వైఎస్సార్‌సీపీలోకి చేరామని వారంతా పేర్కొన్నారు. మండలంలోని మద్దిలోడిపేట జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నందిగాంకు చెందిన నక్క బాలకృష్ణ (38) బుధవారం ఉదయం మృతి చెందాడు. గ్రామానికి చెందిన నక్క కామయ్య, కృష్ణమ్మ చిన్న కుమారుడైన బాలకృష్ణ స్థానికంగా వెల్డింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. మద్దిలివానిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తలవెనుకభాగాన తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్‌లో టెక్కలి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అక్కడ మృతి చెందాడు. మృతదేహానికి శ్రీకాకుళం రిమ్స్‌లో పోస్టుమార్టం చేసి కుటుంబసభ్యులకు అందజేశారు. బాలకృష్ణకు భార్య విజయలక్ష్మీ, ఇద్దరు కుమారులు చిద్విలాష్(6), కౌశిక్(4) ఉన్నారు. నందిగాం ఎస్సై మహమ్మద్ అమీర్‌ఆలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు



కూడేరు: ప్రకృతి వ్యవసాయ విధానంలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించడం సంతోషంగా ఉందని అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం పేర్కొంది. ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపింది. శాస్త్రవేత్తల బృందం కూడేరు మండలం చోళసముద్రంలో పర్యటించింది. రైతు శంకరయ్య ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన పంటలను పరిశీలించింది. రసాయనిక మందులతో చీనీ సాగు చేస్తే ఐదేళ్లలో పంట దిగుబడి వస్తుందని, కానీ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో రెండున్నరేళ్లకే కాయ కోతకు వస్తుందని రైతు వివరించారు. చీనీలో అంతర పంటగా సాగు చేసిన ముల్లంగి, వంకాయ, మరో 20 సెంట్లలో ముల్లంగి, క్యారెట్, మొక్క జొన్న పంటలు కూడా మంచి దిగుబడి వచ్చాయన్నారు. అనంతరం పెన్నోబులేసు 8 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన పండ్ల మొక్కలు, కూరగాయలు, ఆకుకూరల పంటలను బృందం పరిశీలించింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు లాభసాటిగా ఉన్నాయని చెప్పిన రైతును శాస్త్రవేత్తలు అభినందించారు. తర్వాత రైతు భరోసా కేంద్రంలో రైతులు, స్వయం సహాయక సంఘం సభ్యురాళ్లతో సమావేశమయ్యారు. ప్రకృతి వ్యవసాయంలో మహిళా సంఘాల పాత్రను అడిగి తెలుసుకున్నారు. 'ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానం ఇసుక నేలలు, బీడు భూములను సారవంతం చేసి గ్రామీణుల వలసలను తగ్గిస్తోంది. మరోపక్క ప్రపంచానికి సవాల్‌గా నిలిచిన వాతావరణ మార్పు యాజమాన్యానికి కూడా దోహదపడుతోంద'ని బృందం సభ్యులైన షార్జా రాజ కుటుంబానికి చెందిన షేఖ్ మాజీద్ అలఖ్ అస్సీమి, ఇటలీకి చెందిన ఫ్యూచర్ ఎకానమీ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు వాల్టర్ లింక్, మాజీ అసోసియేట్ యాజెన్ అల్ కొద్మని, ప్రపంచ బ్యాంక్ సీనియర్ సలహాదారులు నలిన్ కిశోర్, అశోక్ వైష్, దేశ్‌దీప్ సహదేవ్ పేర్కొన్నారు. రసాయనిక మందులు, ఎరువుల వాడకంతో నేల, నీరు, వాతావరణం కలుషితమై జీవరాశుల మనుగడే ప్రశ్నార్థకమవుతున్న తరుణంలో ఏపీ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ విధానానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రైతులను ప్రోత్సహించడం శుభదాయకమన్నారు. ఈ పద్ధతిపై రైతులు కూడా ఆసక్తి చూపుతున్నట్లు తమ పర్యటనలో గమనించామన్నారు. కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయకుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శామ్యూల్ ఆనంద్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ లక్ష్మానాయక్, ది మాటిక్ లీడ్ సురేష్, ఏపీ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ ఏఓ కృష్ణ చైతన్య, స్టేట్ రిసోర్స్ పర్సన్ నరేంద్ర, ఎన్‌ఎఫ్ఏ భానుమతి, సురేష్, ఏఓ విజయకుమార్, ఎంసీఏ వెంకటేష్, ఎంఏ కుళ్లాయప్ప పాల్గొన్నారు.

# శ్రద్ధ చూపితే మార్కుల యోగమే..



రాయవరం: ఇంటర్మీడియెట్ విద్యార్థులకు అత్యంత కీలకం. ఇక్కడ సాధించే మార్కులే పైచదువులకు ఎంతో ఉపయోగపడతాయి. ముఖ్యంగా సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్ మార్కులు ఎంతో ప్రాధాన్యమైనవి. ఆసక్తి చూపితే ప్రతి ప్రాక్టికల్‌లో 30కి 30 మార్కులు సాధించవచ్చని సబ్జెక్టు నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రయోగ పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎంపీసీ విద్యార్థులు 6,127 మంది, బైపీసీ విద్యార్థులు 1,719 మంది, ఒకేషనల్ విద్యార్థులు (రెండేళు కలిపి) 4,934 మంది ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరు కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రాక్టికల్స్‌లో ఎదురయ్యే ఇబ్బందులు, వాటిని అధిగమించడంపై నిపుణులు పలు సలహాలు ఇచ్చారు. జనరల్, ఒకేషనల్ కోర్సులు చదివే విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ జరుగుతాయి. ఎంపీసీ విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులకు సంబంధించి ఒక్కో సబ్జెక్టుకు 30 మార్కుల వంతున 60 మార్కులు, బైపీసీ విద్యార్థులకు నాలుగు సబ్జెక్టుల్లో 30 మార్కుల వంతున 120 మార్కులు కేటాయిస్తారు. ఈ నెల 5 నుంచి 20 వరకూ ఒకేషనల్ విద్యార్థులకు, ఈ నెల 11 నుంచి 20 వరకూ ఇంటర్ సెకండియర్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. అండ్ హ్యూమన్ వ్యాల్యూస్, ఈ నెల మూడున ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ నిర్వహించనున్నారు. ఈ రెండు పరీక్షలు ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు మాత్రమే రాయాలి. వీటిలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలి.

# బజరంగ్ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



గుంటూరు: పొన్నూరు మండలం, మునిపల్లె గ్రామంలో బజరంగ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన జగన్నామ సంక్షేమ సంగమం శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. కుల, మతాలు, పార్టీలకు అతీతంగా వైద్య శిబిరానికి 662 మంది తరలివచ్చి నేత్ర, గుండె పరీక్షలు చేయించుకున్నారు. వీటితో పాటు ఫిజియోథెరఫీ సేవల్ని వినియోగించుకున్నారు. వీరిలో 21 మందికి వైద్యులు యాంజియోగ్రామ్‌కు సూచించారు. ప్రత్యేక వాహనంలో శుక్రవారం ఉదయం వారిని విజయవాడ తీసుకెళ్లి వైద్య సేవలు అందించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమం నుంచి స్ఫూర్తి పొంది సంవత్సర కాలంగా జగన్నామ సంక్షేమ కార్యక్రమాల్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. బజరంగ్ జగన్నామ నేత్ర జ్యోతి కార్యక్రమంలో ఉచిత నేత్ర వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఏడు పని దినాల్లో కళ్లజోళ్ల పంపిణీ, మీ గుండె పదిలం కార్యక్రమంలో ఉచిత గుండె పరీక్షలు, అవసరమైన వారికి యాంజియో గ్రామ్ నిర్వహించి సమస్య ఉన్న వారికి స్టంట్స్, బైపాస్ సర్జరీలు చేయిస్తున్నట్లు వివరించారు. దివ్యాంగ దర్శిని కార్యక్రమంలో దివ్యాంగులకు ట్రై సైకిల్స్, జైపూర్ కాలు, వెస్టన్ కమోడ్‌లు అందజేస్తున్నట్టు వెల్లడించారు. వృద్ధులు, మహిళలు, వికలాంగుల్ని ప్రత్యేక వాహనాల ద్వారా శిబిరాలకు తీసుకుచ్చి, పరీక్షలు నిర్వహించి తిరిగి అదే వాహనాలలో పంపడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# 'వాల్టా' పరిధిలోకి 48 గ్రామాలు



అనంతపురం:వాటర్, ల్యాండ్ అండ్ ట్రీ యాక్ట్ (వాల్టా) పరిధిలో ఉమ్మడి జిల్లాలోని 48 గ్రామ పంచాయతీలను నోటిపై చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు జిల్లాల పరిధిలో 188 గ్రామాలను వాల్టా పరిధిలోకి తెచ్చారు. ఇందులో అత్యధికంగా ప్రకాశం జిల్లాలో 57 గ్రామాలు, రెండో స్థానంలో శ్రీకాకుళం జిల్లాలో 53 గ్రామాలు, మూడో స్థానంలో శ్రీసత్యసాయి జిల్లాలో 42 గ్రామాలు ఉన్నాయి. అలాగే పల్నాడులో 16, వైయస్సార్ జిల్లాలో 13, అనంతపురం జిల్లాలో ఆరు, చిత్తూరులో ఓ గ్రామం వాల్టా పరిధిలోకి తెచ్చారు. మిగిలిన 19 జిల్లాల్లో ఓ గ్రామం కూడా లేకపోవడం విశేషం. అనంతపురం జిల్లాలో పుట్లూరు మండలం కోమటికుంట్ల, మడుగుపల్లి, యల్లనూరు మండలం అరవేడు, బొప్పేపల్లి, పెద్దమల్లేపల్లి, తిరుమలాపురం గ్రామాలు ఉన్నాయి. శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించి అగళి మండలం హులికెరదేవరహళ్లి, మధుడి, నరసంబుది, పి.బేడిగిర, అమడుగూరు మండలంలో కరినిరెడ్డిపల్లి, లోకాజిపల్లి, చిలమత్తూరు మండలం హుస్సేనాపురం, గాండ్లపెంట మండలం చామచేనుబైలు, చామలగొండి, గాండ్లపెంట, జీనులకుంట, కురుమామిడి, మడుగువానిగొండి, సోమయాజులపల్లి, గుడిబండ మండలం గునిమోరుబాగల్, కేకతి, ఎస్.రాయపురం, హిందూపురం మండలంలో దేవరపల్లి, గొల్లాపురం, కిరికెర, కొటిపి, కొట్నూరు, మనేసముద్రం, శ్రీకంఠపురం, ఎన్‌పీ కుంట మండలంలో ఎదురుదోన, గూటిబైలు, ముదుపాలజూవి, రొద్దం మండలంలో చెరుకూరు, రొళ్ల మండలంలో బొమ్మగుండనహళ్లి, దొడ్డేరి, కాకి, ఎం.రాయపురం, రొళ్ల, తనకల్లు మండలంలో అగ్రహారంపల్లి, బాలసముద్రం, బొంతలపల్లి, చీకటిమానిపల్లి, దిగువమండలపల్లి, గుర్రంబైలు, కోటపల్లి, మద్దినాయనపాలెం, టి.సదుం గామాలున్నాయి. ఈ గ్రామాల్లో మోతాదుకు మించి భూగర్భ జలాలు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ ఈ గ్రామాల పరిధిలో బోరు బావుల తవ్వకాన్ని నిషేధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవసరం అయితే అనుమతులు తీసుకుని తాగునీటికి మాత్రమే బోరు బావుల తవ్వకం చేసుకునే వెసులుబాటు ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# అదుపులో మలేరియాజ్వరాలు



కొమరాడ: గ్రామాల్లో మలేరియా జ్వరాలు అదుపుల్లో ఉన్నాయని గిరిశిఖర గ్రామల్లో ఎలాంటి మలేరియా కేసు నమోదు కావడం లేదని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్‌మోహన్‌రావు అన్నారు. ఈ మేరకుఆయన కొమరాడ మండలంలోని చోళ్లపథం పంచాయతీ రెబ్బ గ్రామలో చిన్నారి నైనిక మృతిపై ఆరా తీశారు. అనంతరం వైద్యసిబ్బందితో కలిసి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు మలేరియాతో పాటు పలు రకాలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

## టెక్ ప్రకంపనలు.. విప్రోలో

# వందల మంది టెక్కీల లేఆఫ్.. షాకింగ్..

ఇప్పటి వరకు టెక్ లేఆఫ్స్ అనగానే ఎక్కువగా విదేశీ కంపెనీల పేర్లను మనం చూశాం. అయితే చాలా కాలంగా భారత టెక్కీలకు ఉన్న ఆందోళనలు ప్రస్తుతం నిజమయ్యాయి. తాజాగా దేశంలోని టాప్ టెక్ కంపెనీల్లో నాలుగో స్థానంలో ఉన్న విప్రో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఐటీ సేవలం సంస్థ అత్యల్ప ఆదాయ మార్జిన్లను డిసెంబర్ త్రైమాసిక ఫలితాల్లో పోస్ట్ చేసింది. దీంతో కంపెనీ దిద్దుబాటు చర్యలను ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. లాభదాయకత 16 శాతానికి పడిపోవటంతో లేఆఫ్ మంత్రాన్ని అందుకుంది. ఈ సమయంలో టీసీఎస్ మార్జిన్లు 25 శాతం, ఇన్ఫోసిస్ మార్జిన్లు 20.5 శాతం ఉండగా హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ లాభదాయకత 19.8 శాతంగా ఉన్నట్లు ఫలితాల్లో ప్రకటించాయి. కంపెనీ ఖర్చుల తగ్గింపుకు దిగటంతో లేఆఫ్స్ మొదలవగా బాధిత ఉద్యోగులకు నెల ప్రారంభంలో నోటీసులను విప్రో యాజమాన్యం పంపినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో వందలాదిమంది మిడ్-లెవల్ ఎగ్జిక్యూటివ్‌లు లేఆఫ్ అవుతున్నారు. విప్రో 2021లో క్యాప్కో కన్సల్టింగ్‌ను %వి%1.45 బిలియన్లకు కొనుగోలు చేసింది. అయితే కరోనా తర్వాత వ్యాపారం మందగించటంతో కంపెనీకి కొత్త కష్టాలు ఎదురయ్యాయి. ప్రస్తుత త్రైమాసికంలో లాభాలను మెరుగుపరిచే బాధ్యతను విప్రో చీఫ్




ఫైనాన్షియల్ ఆఫీసర్ అపర్ణ అయ్యర్‌కు అప్పగించారు. అయితే ఇప్పటి వరకు లేఆఫ్ నివేదికలపై విప్రో అధికారింగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే మారుతున్న మార్కెట్ వాతావరణంతో పాటు ఏఐ సవాళ్ల మధ్య టాలెంట్ రీస్ట్రక్చరింగ్ వ్యూహాన్ని కంపెనీ ప్రస్తుతం అవలంభిస్తోందని తెలుస్తోంది. అయితే రానున్న కాలంలో మరిన్ని కంపెనీలు ఇదే తరహాలో లేఆఫ్స్ టెక్ రంగంలో ప్రకటించే అవకాశాలు మెండుగానే కనిపిస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతానికి కంపెనీలు కొత్త నియామకాలను మాత్రం చేపట్టడం లేదు.

## మ్యూచువల్ ఫండ్స్..

# ఎప్పుడు? ఎక్కడ? ఎలా? ఎంత పెట్టుబడి పెట్టాలి?

మ్యూచువల్ ఫండ్స్.. మార్కెట్ పరిస్థితులను బట్టి ఒడిదొడుకులకు లోనవుతుంది. అందుకే వీటిల్లో పెట్టుబడులు రిస్క్ తో కూడుకున్నవిగా అందరూ చెబుతారు. అయితే దీర్ఘకాలంలో ఇవి అధిక రాబడులను అందించే అవకాశం ఉండటంతో ఎక్కువశాతం మంది వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గుచూపుతారు. సాధారణంగా మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టేముందు.. ఆ పరిశ్రమ గురించి పూర్తి స్థాయిలో అవగాహన పొందాలని నిపుణులు సూచిస్తారు. ఎందుకంటే దానిలో కొన్ని నియమాలు, నిబంధనలు ఉంటాయి. పైగా మార్కెట్ రిస్క్ వెంటాడుతూ ఉంటుంది. ఈక్రమంలో ఏదో ఉంది కదా అని పెట్టుబడి పెట్టొద్దని సూచిస్తున్నారు. మరి మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టాలని నిర్ణయం తీసుకున్న తర్వాత ఎంత పెట్టుబడి పెట్టాలి అనే ప్రశ్న సహజంగానే అందిరికీ వస్తుంది. ఇదే ప్రశ్న ఎవ రినైనా అడిగితే.. కొంతమంది ఆదాయం నుంచి 30శాతం పెట్టమని చెబుతారు. మరికొందరు నెలకు రూ. 100తో ప్రారంభించి.. నెమ్మదిగా పెంచుకుంటూ వెళ్లాలని సూచిస్తారు. మరికొందరూ మీ కుటుంబ నెలవారీ ఖర్చులు మొత్తం పోనూ మిగిలిన నగదును మాత్రమే దానిలో పెట్టుబడి పెట్టమని చెబుతారు. ఇవన్నీ అందరూ సాధారణంగా చెప్పే సూచనలే. నిజానికి ఇవన్నీ అంతగా మీకు ప్రతిఫలాన్ని ఇవ్వలేవు. మరి మొదటి సారి మ్యూచువల్ ఫండ్స్ ప్రారంభించాలనుకునేవారు ఎలాంటి పెట్టుబడి వ్యూహాన్ని ఎంచుకోవాలి? తెలియాలంటే ఈ కథనాన్ని.. అందుబాటులో ఉన్న అన్ని అసెట్ క్లాస్‌లలో మీ దీర్ఘకాలిక లక్ష్యాల కోసం పెట్టుబడి పెట్టడానికి మ్యూచువల్ ఫండ్‌లు ఉత్తమ మార్గం. దీనిలో ఎలాంటి సందేహం లేదు. దీర్ఘకాలంలో ఇవి అన్నింటి కంటే మంచి రాబడి ఇస్తాయి. మీ డబ్బు సురక్షితంగా ఉంది. కచ్చితంగా, పారదర్శకంగా నిర్వహిస్తారు. పైగా చాలా తక్కువ ఖర్చుతోనే ఇది సాధ్యమవుతుంది. 3000పైగా ఆప్షన్లు ఇందులో ఉంటాయి. మన అవసరం, ఆర్థిక లక్ష్యాన్ని బట్టి వీటిల్లో ఏదో ఒకటి ఎంచుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్‌లు పన్ను అనంతర ప్రాతిపదికన సుదీర్ఘ కాల వ్యవధిలో ద్రవ్యోల్బణాన్ని అధిగమించి 2-3 రెట్లు రాబడిని అందించగల సామర్థ్యాన్ని




కలిగి ఉంటాయి. ఇది మిగిలిన పెట్టుబడి పథకాలలో ఎక్కడా ఎక్కడా రాదు. మీ దీర్ఘకాలిక పోర్ట్‌ఫోలియోలో 100% (5 సంవత్సరాలు ) ఈక్విటీ మ్యూచువల్ ఫండ్‌లకు కేటాయించవచ్చు. అయితే మీరు పెట్టుబడి పెట్టే ముందు రిస్క్, రివార్డ్‌లను అర్థం చేసుకోవాలి. ప్రారంభ దశలోనే సరైన అంచనాలను సెట్ చేసుకోవాలి. లేకపోతే మీ ప్రయాణం చాలా త్వరగా పట్టాలు తప్పుతుంది! మీరు ఎక్కడ పెట్టుబడి పెట్టాలో నిర్ణయించుకున్న తర్వాత, మీరు ఎంత పెట్టుబడి పెట్టాలి అనేది తదుపరి దశ. ఒకే సారి ఒకే ఫండ్ లో ఏక పక్ష మొత్తాన్నిపెట్టుబడి పెట్టే ఉచ్చులో పడకండి! ఈ తాత్కాలిక పెట్టుబడులు స్థితిస్థాపకతను కలిగి ఉండవు. నిజమైన ప్రయోజనాన్ని అందించవు. లక్ష్యాలకు అనుగుణంగా ఒక సెట్ ప్లాన్ ప్రకారం పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యం. మ్యూచువల్ ఫండ్స్‌లో మీరు ఎంత పెట్టుబడి పెట్టాలి అనేది మీ ఆర్థిక లక్ష్యాల ప్రకారం లెక్కించాల్సి ఉంటుంది. పదవీ విరమణ, పిల్లల చదువు లేదా వివాహ ఖర్చులు, గృహ రుణాన్ని ముందస్తుగా చెల్లించడం, అత్యవసర నిధిని సెటప్ చేయడం లేదా కొత్త వాహనం కోసం డౌన్ పేమెంట్ లక్ష్యాలను సెట్ చేసుకొని దానికనుగుణంగా ఎంత పెట్టుబడి పెట్టాలో నిర్ణయించుకోవాలి. అప్పుడు అనుకున్న లక్ష్యాన్ని సులభంగా అనుకున్న వ్యవధిలో చేరుకోగలుగుతారు.

# ఇండియన్ మార్కెట్లోకి హానర్ కొత్త ఫోన్ వచ్చేస్తోంది.. ఆ ఫీచర్‌తో వస్తున్న తొలి ఫోన్ ఇదే..



చైనాకు చెందిన ప్రముఖ స్మార్ట్ ఫోన్ కంపెనీ హానర్ భారత మార్కెట్లోకి కొత్త ఫోన్‌ను లాంచ్ చేస్తోంది. హానర్ ఎక్స్9బీ పేరుతో ఈ ఫోన్‌ను తీసుకురానున్నారు. హానర్ ఎక్స్9బీ స్మార్ట్ ఫోన్‌ను భారత్‌లో లాంచ్ కానున్న తొలి అల్ట్రా బౌన్స్ డిస్‌ప్లే ఫోన్‌గా చెబుతున్నారు. ఎయిర్‌బ్యాగ్ టెక్నాలజీతో ఈ ఫోన్‌ను తీసుకొస్తున్నారు. ఈ టెక్నాలజీతో ఫోన్‌కు మంచి ప్రొటెక్షన్ లభిస్తుంది. ఇక ఈ స్మార్ట్ ఫోన్ ధర రూ. 25 వేల నుంచి రూ. 30 వేలలోపు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఫీచర్ల విషయానికొస్తే ఈ స్మార్ట్ ఫోన్‌లో 6.78 ఇంచెస్‌తో కూడిన కర్వ్‌డ్ అమోఎల్ఈడీ డిస్‌ప్లేను ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ స్మార్ట్ ఫోన్ ఆక్టాకోర్ క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ 6 జెన్1 ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ ఆండ్రాయిడ్ 13 ఆపరేటింగ్ సిస్టమ్‌తో పనిచేస్తుంది. ఇక బ్యాటరీ విషయానికొస్తే ఈ స్మార్ట్ ఫోన్‌లో 5800 ఎమ్ఏహెచ బ్యాటరీని అందించనున్నట్లు సమాచారం. స్క్రీన్‌కు ప్రొటెక్షన్ కోసం ఇందులో త్రీ లెవల్ ప్రొటెక్షన్ సిస్టమ్‌ను ఇచ్చారు. ఈ స్మార్ట్ ఫోన్‌ను 12 జీబీ ర్యామ్, 256 జీబీ స్టోరేజ్ వేరియంట్‌తో లాంచ్ చేయనున్నారు. ఇక ఈ ఫోన్‌లో 108 మెగాపిక్సెల్స్‌తో కూడిన రెయిర్ కెమెరాను అందించనున్నారు. బ్లూటూత్ 5.1, యూఎస్‌బీ టైప్‌సీ పోర్ట్‌ను ఇవ్వనున్నారు. ఈ ఫోన్‌కు 12 నెలల స్క్రీన్, బ్యాక్ కవర్ ప్రొటెక్షన్‌తో పాటు 24 నెలల బ్యాటరీ హెల్త్ వారంటీనీ ఇవ్వనున్నారు.

## 'అందరికీ బీమా' కోసం 5 పన్ను

# ప్రోత్సాహకాలు.. బడ్జెట్‌లో ఉండేనా?




2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే సంకల్పంతో కేంద్రప్రభుత్వం ముందుకెళ్తోంది. ఈక్రమంలో పలు రంగాల్లో సాధించాల్సిన పురోగతిని లక్ష్యాలుగా నిర్దేశించుకుంది. తమవంతుగా 2047కల్లా అందరికీ బీమా అందేలా చర్యలు తీసుకోవాలని 'బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రణాళికలు రచిస్తోంది. అందుకు దన్నుగా నిలిచేందుకు బడ్జెట్‌లో కీలక చర్యలు ఉండాలని పరిశ్రమ వర్గాలు సూచిస్తున్నాయి. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న భారత్‌లో అందరికీ కనీస ఆరోగ్య బీమా కవరేజీ ఉండడం చాలా అవసరం. అందుకనుగుణం గా ప్రజల్లోకి బీమా పాలసీలను తీసుకెళ్లేందుకు పలు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిఉంది. తొలిసారి ఆరోగ్య బీమా తీసుకునేవారికి మొదటి ఏడాది ప్రీమియంపై పూర్తిగా పన్ను మినహాయింపు ఇవ్వాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి. సెక్షన్ 80డీ కింద ఇచ్చే రాయితీకి ఇది అదనంగా ఉండాలని తెలిపాయి. రెండో సంవత్సరం నుంచి దశలవారీగా దీన్ని 80డీ పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశాయి. మరోవైపు కంపెనీలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా బీమా తీసుకునేవారి సంఖ్య పెంచొచ్చని పలువురు నిపుణులు తెలిపారు. ఔట్-పేషెంట్ చికిత్సకు సైతం బీమా వర్తించే ఉత్పత్తులను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. జీఎస్‌టీ మినహాయింపునిస్తే అలాంటి ప్రోడక్ట్‌లను రూపొందించడానికి కంపెనీలు ముందుకొస్తాయని వివరించారు. భారత్‌లో ప్రతి వాహనానికీ బీమా తప్పనిసరి. కనీసం థర్డ్ పార్టీ కవరేజైనా ఉండాలి. కానీ, ఇప్పటికీ 50 శాతం వాహనాలకు ఇన్సూరెన్స్ లేదు. అందుకు నిర్లక్ష్యం, పాలసీల అధిక ధరలు.. ఇలా పలు కారణాలున్నాయి. అలాంటి వారందరినీ బీమా పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. పాలసీని పునరుద్ధరించే వారికి ఒకసారి పూర్తిగా పన్ను మినహాయింపునివ్వాలని పరిశ్రమ వర్గాలు సూచిస్తున్నాయి. భారత్‌లో ప్రాపర్టీ ఇన్సూరెన్స్ తీసుకునేవారి సంఖ్య చాలా తక్కువ. భూకంపాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటం లాంటి ప్రకృతి విపత్తుల సమయంలో ఇల్లు సహా ఇతర ఆస్తులకు బీమా ఉంటే ప్రయోజకనకరంగా ఉంటుంది. ఈనేపథ్యంలో ఈతరహా ఇన్సూరెన్స్‌ను విస్తరించడం కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రోత్సాహకాలను ప్రకటించాలని పరిశ్రమ వర్గాలు సూచిస్తున్నాయి. రూ.25 వేల వరకు ప్రీమియంపై పన్ను రాయితీ ఇవ్వాలని కోరాయి. ఇళ్లు విక్రయించేటప్పుడే బీమాను అందులో భాగం చేసేలా స్థిరాస్తి నియంత్రణ సంస్థ 'రెరా'కు మార్గదర్శకాలు జారీ చేయాలని తెలిపాయి.

## 5 నిమిషాల్లోనే ఫుల్ ఛార్జ్,

# ఏకంగా 482 కిలోమీటర్ల రేంజ్..

ప్రస్తుతం ఈవీ మార్కెట్ విస్తరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగం జోరందుకుంటోంది. పర్యావరణ రక్షణపై పెరుగుతోన్న ఆసక్తి, ప్రభుత్వాలు సైతం ఎలక్ట్రిక్ వెహికిల్స్‌కు రాయితీలు ప్రకటించడంతో ఈ రంగం రోజురోజుకీ అభివృద్ధి చెందుతోంది. అయితే విద్యుత్‌తో నడిచే వాహనాల్లో ఎదురయ్యే ప్రధాన సమస్య ఛార్జింగ్. ఈవీ రంగం శరవేగంగా విస్తరిస్తోన్నా, వాటికి అనుగుణంగా ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా పెట్రోల్ / డీజిల్ వినియోగ వాహనాలు ఎలక్ట్రిక్ వాహనాలుగా రూపాంతరం చెందుతోన్న నేపథ్యంలో.. వాటికి తగినట్లుగా ఛార్జింగ్ స్టేషన్స్ ఏర్పాటు కావడం లేదు. ఇక ప్రస్తుతం అందుబాటులో ఉన్న బ్యాటరీలు సైతం ఫుల్ ఛార్జ్ కావడానికి ఎక్కువ సమయం పట్టడం, చార్జింగ్‌కు కూడా తక్కువ ఇవ్వడం సమస్యగా మారింది. దీంతో ఛార్జింగ్ స్టేషన్స్ వద్ద గంటల కొద్దీ ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు పరిశోధకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికా కార్నెల్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా అధునాతన లిథియం బ్యాటరీని రూపొందించారు. అధునాతన సాంకేతకతతో రూపొందించిన ఈ బ్యాటరీ చార్జింగ్ కావడానికి కేవలం ఐదు నిమిషాలే పడుతుంది. 5 నిమిషాల్లో బ్యాటరీ ఫుల్ కావడం ఈవీ రంగంలో గేమ్ ఛేంజర్ అని చెబుతున్నారు.



ఇక ఒక్కసారి ఫుల్ ఛార్జ్ చేస్తే ఏకంగా 482 కిలోమీటర్లు దూసుకెళ్లొచ్చు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈవీ కార్లు, ఎలక్ట్రిక్ స్కూటర్లకు ఫాస్ట్ ఛార్జింగ్ అవకాశం ఉన్నా.. ఛార్జింగ్ ఫుల్ కావడానికి కనీసం అర్ధగంట పడుతుంది. కార్నెల్ యూనివర్సిటీ రీసెర్చర్స్ టీం చేపట్టిన పరిశోధనలు పూర్తి స్థాయిలో విజయవంతమైతే.. ఈవీ రంగంలో అద్భుతమని మార్కెట్ వర్గాలు చెబుతున్నారు. కార్నెల్ యూనివర్సిటీ రీసర్చ్ టీం చేపట్టిన ఈ బ్యాటరీ ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉండగా త్వరలోనే మార్కెట్లోకి అందుబాటులోకి రానుంది.

## తగ్గనున్న స్పైస్‌జెట్ సమస్యలు..

# రూ.744కోట్లు సేకరించిన సంస్థ

చౌక విమాన సేవలను అందించే విమానయాన సంస్థ స్పైస్‌జెట్ మొదటి రౌండ్ మూలధన పెట్టుబడిలో రూ.744 కోట్లను సమీకరించడంలో విజయవంతమైంది. ఈ నిధిని షేర్లు, వారెంట్ల ప్రాధాన్యత కేటాయింపు ద్వారా సేకరించింది. జనవరి 25న జరిగిన సమావేశంలో తమ డైరెక్టర్ల బోర్డు మొత్తం 54 మంది సబ్‌స్క్రైబర్లకు 5.55 కోట్ల ఈక్విటీ షేర్లను కేటాయించేందుకు అనుమతినిచ్చిందని ఎయిర్‌లైన్ తెలియజేసింది. దీనితో పాటు ఎలారా ఇండియా ఆపర్చునిటీస్ ఫండ్ లిమిటెడ్, సిల్వర్ స్టాలియన్ లిమిటెడ్‌లకు మొత్తం 9.33 కోట్ల ఈక్విటీ షేర్లను జారీ చేయడానికి ఎయిర్‌లైన్స్ బోర్డు ఆమోదం తెలిపింది. చాలా కాలంగా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఎయిర్‌లైన్ స్పైస్‌జెట్ వివిధ మార్గాల్లో నిధుల సమీకరణకు ప్రయత్నిస్తోంది. వారెంట్లు, ఈక్విటీ ద్వారా తదుపరి రౌండ్ నిధులను సేకరించేందుకు కంపెనీ మరోసారి ప్రయత్నిస్తోంది. కంపెనీ శుక్రవారం 744 కోట్ల రూపాయల నిధులను సేకరించిన తర్వాత, స్పైస్‌జెట్ చైర్మన్, ఎండి అజయ్ సింగ్ మాట్లాడుతూ, మాపై విశ్వాసం ఉంచినందుకు మా పెట్టుబడిదారులకు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. విమానయాన సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఈ ఫండ్ తోడ్పడుతుందన్నారు. స్పైస్‌జెట్ చాలా కాలంగా నగదు కొరతతో




పోరాడుతోంది. ప్రస్తుతం కంపెనీకి చెందిన ఒక ఫ్లీట్ మాత్రమే పనిచేస్తోంది. దీని ప్రభావం విమానయాన విమానాల సమయంపై కనిపిస్తుంది. స్పైస్‌జెట్ విమానాల్లో 45 శాతం ఆలస్యంగా నడుస్తున్నాయి. దాని ఆర్థిక పరిస్థితి గురించి మాట్లాడినట్లయితే, 2023-24 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో కంపెనీ నష్టంలో పెద్ద తగ్గింపు ఉంది. అది రూ. 431.54 కోట్లకు తగ్గింది. గతేడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ నష్టం రూ.837.8 కోట్లు. అంతకుముందు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కంపెనీ రూ.197.53 కోట్ల లాభాన్ని సాధించింది.

## ప్రపంచంలో అంతరిక్ష నౌకను చంద్రునిపై

# సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన ఐదు దేశాలు ఇవే






ప్రపంచంలో 205 దేశాలు ఉన్నాయి. వాటిలో 5 మాత్రమే చంద్రుడిని చేరుకోవాలనే వారి కలను నెరవేర్చుకోగలిగాయి. జపాన్ ఇటీవల ఈ జాబితాలో చేర్చబడిన దేశంగా మారింది. జపాన్‌కు చెందిన రోబోటిక్ స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ ది మూన్ (%యూ×వీ%) కొత్త సంవత్సరం ఈ వారం చంద్రునిపై విజయవంతంగా ల్యాండ్ అయింది. ఇప్పుడు చంద్రునిపైకి చేరుకున్న ఐదవ దేశంగా జపాన్ నిలిచింది. అయితే, తమ అధికారులు మాత్రం ల్యాండర్‌లో అమర్చిన సోలార్ పవర్ రూమ్‌లో లోపాలు గుర్తించబడ్డాయి. ఫలితంగా ఈ సమాచారం పొందడానికి ఎంత సమయం పడుతుందో ఇంకా స్పష్టంగా తెలియలేదు. కానీ వారు ఒక మార్గం కోసం ప్రయత్నిస్తున్నారు. దీంతో ఆశించిన స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరగడం లేదు. దీని కారణంగా ఇది బ్యాటరీ మోడ్‌లో మాత్రమే పని చేస్తుంది. బ్యాటరీ దాని స్వంత సామర్థ్యాన్ని కలిగి ఉంది. దీని కారణంగా అంతరిక్ష నౌక కొన్ని గంటలు మాత్రమే పనిచేయగలదు. తాజాగా చంద్రుడిపైకి చేరుకున్న దేశాల జాబితాలో భారత్ చేరింది. అంతేకాకుండా, అమెరికా, రష్యా, చైనా తమ మిషన్లను చంద్రునిపైకి పంపగలిగాయి. ఈ జాబితాలో ఇప్పుడు అమెరికా, రష్యా, చైనా, భారత్, జపాన్ ఉన్నాయి.

చంద్రుడిని తొలిసారిగా తాకిన దేశం రష్యా. ఆ రోజు ప్రపంచమంతా చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించబడింది. రష్యా చంద్రుని నేలపై అంతరిక్ష నౌకను విజయవంతంగా ల్యాండింగ్ చేసింది. 1959లో లూనా 2 చంద్రుడి ఉపరితలంపై విజయవంతంగా దిగింది. చంద్రుడిని తాకడం అమెరికాకు కూడా లక్ష్యం. అలా సరిగ్గా 10 ఏళ్ల తర్వాత అంటే1969లో అమెరికా చంద్రుడిపైకి మొదటి మనిషిని పంపింది. అపోలో మిషన్ చంద్రునిపై విజయవంతంగా దింపింది.



# ఉద్యోగులకు లేఆఫ్ ప్రకటించిన మరో దిగ్గజ కంపెనీ..




ఆర్థికమాంద్యం భయాలు, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఆదాయం తగ్గడంతో ఖర్చులను తగ్గించుకునే ఉద్దేశంతో ప్రముఖ టెక్నాలజీ కంపెనీలు 2022 చివరి నుంచి తమ ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. వరసగా పలు విడతల్లో ఉద్యోగులకు లేఆఫ్ ప్రకటిస్తున్నాయి. గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్, ట్విట్టర్ ఇలా ప్రముఖ కంపెనీలు లేఆఫ్ జాబితాలో ఉన్నాయి. మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డుపై అల్లు అర్జున్ రియాక్షన్ ఏంటో తెలుసా? ఇదిలా ఉంటే తాజాగా సేల్స్‌ఫోర్స్ 700 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటిస్తున్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ శుక్రవారం నివేదించింది. ఇది కంపెనీ వర్క్‌ఫోర్స్‌లో దాదాపుగా 1 శాతం అని చెప్పింది. అయినప్పటికీ, సేల్స్‌ఫోర్స్ కంపెనీ అంతటా 1000 జాబ్ ఓపెన్స్ కలిగి ఉందని, తాజా నిర్ణయం వర్క్‌ఫోర్స్ సాధారణ సర్దుబాటును సూచించవచ్చని నివేదిక పేర్కొంది. కోవిడ్ మహమ్మారి తర్వాత వరసగా పలు కంపెనీలు ఉద్యోగుల్ని తీసేస్తున్నాయి. ముఖ్యంగా యూఎస్, యూరప్ ప్రాంతాల్లో ఎక్కువ మంది లేఆఫ్స్‌కి ప్రభావితమయ్యారు.

## మరో ప్రయోగాత్మక చిత్రం చేయనున్న శివకార్తికేయన్.. డైరెక్టర్ ఎవరంటే..?



కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.తెలుగు, తమిళ ప్రేక్షకులలో మంచి ఫాలోయింగ్ వున్న ఈ స్టార్ హీరో ప్రయోగాత్మక సినిమాలు చేస్తున్నాడు.ఇటీవలే శివకార్తికేయన్ అయలాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. ప్రస్తుతంబిజీ గా ఉండగా.. ఆ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఆ చిత్రాన్ని రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్నాడు. సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది.మరోవైపు అయలాన్ సినిమాకు సీక్వెల్ అయలాన్ 2 మూవీని కూడా మేకర్స్ ప్రకటించేశారు. ఇదిలా ఉంటే ఇప్పుడు %ూఖ%23 ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఒకటి తెగ వైరల్ అవుతుంది ఈ చిత్రాన్ని స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ డైరెక్షన్‌లో చేయబోతున్నాడని సమాచారం.యదార్ధ సంఘటనల ఆధారంగా తెరకెక్కనున్న క్రైం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమా తో శివకార్తికేయన్ ఖాతాలో మరో ప్రయోగాత్మక సినిమా చేరిపోనున్నట్లు తెలుస్తుంది.. ఈ సినిమా కోసం ఏఆర్ మురుగదాస్ మరో ముగ్గురు రైటర్ల తో కలిసి పనిచేయనున్నాడని సమాచారం.ఈ సినిమా కు సంబంధించి మరిన్ని వివరాలపై రాబోయే రోజుల్లో మురుగదాస్ టీం క్లారిటీ ఇవ్వనుంది. %ూఖ% 21 లో శివకార్తికేయన్ నయా లుక్‌లో కనిపించబోతున్నాడని ఇప్పటికే ఓ అప్‌డేట్ తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ మూవీ లో విశ్వరూపం ఫేం రాహుల్ బోస్ విలన్‌గా నటిస్తున్నారు.ఇప్పటికే సాయిపల్లవి కశ్మీర్ లొకేషన్ లో దిగిన ఫొటోలు ఎంతగానో వైరల్ అయ్యాయి.. మేకర్స్ కశ్మీర్ లో 75 రోజులపాటు %ూఖ%21 లాంగ్ షెడ్యూల్ పూర్తి చేశారు. సినిమా కోసం గైడ్ చేసిన రియల్ హీరోలు ఇండియన్ మిలటరీ జవాన్లకు ధన్యవాదాలు తెలియజేస్తూ చిత్ర యూనిట్ రిలీజ్ చేసిన వీడియో నెట్టింట బాగా వైరల్ అవుతుంది.

## చిరు వద్దన్న అనిల్ రావిపూడి కథ

# ఒప్పేసుకున్న వెంకీ మామ?




ఇప్పటివరకు చేసిన అన్ని సినిమాలు తోనూ హిట్ అందుకున్నాడు అనిల్ రావిపూడి. అపజయమే ఎరుగని తెలుగు డైరెక్టర్ గా దూసుకు పోతున్న అనిల్ చివరిగా నందమూరి బాలకృష్ణ హీరోగా భగవంత్ కేసరి అనే సినిమా చేశాడు. ఈ సినిమాలో నందమూరి బాలకృష్ణ వయసుకు తగ్గ పాత్ర డిజైన్ చేసి ఒక్కసారిగా నందమూరి బాలకృష్ణ అభిమానులతో పాటు తెలుగు సినీ అభిమానులందరి దృష్టిని ఆకర్షించాడు. ఇక ఈ సినిమా తర్వాత అనిల్ రావిపూడి ఏ సినిమా చేయబోతున్నాడు? అనే విషయం మీద చర్చ జరుగుతూ ఉండగా ఒక ఆసక్తికరమైన విషయం తెర మీదకు వచ్చింది. అదేమిటంటే అనిల్ రావిపూడి మెగాస్టార్ చిరంజీవి కోసం ఒక కథ సిద్ధం చేసి తీసుకెళ్లి ఆయనకు వినిపించారని, లైన్ గా విన్నప్పుడు బాగానే ఉంది కానీ దాన్ని డెవలప్ చేసినప్పుడు ఎందుకో తనకి సూట్ కావడం లేదని మెగాస్టార్ చిరంజీవి ఆ కథను సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పుడు అదే స్క్రిప్ట్ తీసుకుని ఆయన విక్టరీ వెంకటేష్ దగ్గరికి వెళ్లి కథ వినిపించగా అది విక్టరీ వెంకటేష్ కి నచ్చిందని అంటున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో ఇప్పటికే ఎఫ్2 ఎఫ్3 సినిమాలొచ్చి సూపర్ హిట్ గా నిలిచాయి. మరోసారి వీరిద్దరూ కలిసి సినిమా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని ఫిలిం నగర్ వర్గాల సమాచారం. దిల్ రాజు నిర్మాణంలో ఈ సినిమా తెరకెక్కే అవకాశం కనిపిస్తోంది 2025 సంక్రాంతికి ఈ సినిమాని రిలీజ్ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు దిల్ రాజు. అయితే సంక్రాంతికి ఇప్పటికే శతమానం భవతి సీక్వెల్ అనౌన్స్ చేయడంతో రెండిటినీ బరిలో దింపుతారా? లేక ఒకదాన్ని ఆపి తరువాత వదులుతారా? అనేది చూడాలి.

## పాల కడలి దేవకన్యలా శోభా శెట్టి.. అందంతో ఉక్కిరిబిక్కిరి చేస్తోన్న బిగ్‌బాస్ బ్యూటీ..



శోభా శెట్టి.. ఇప్పుడు బుల్లితెర ప్రేక్షకులకు ఈ పేరు సుపరిచితమే. కార్తీక దీపం సీరియల్లో మోనితగా విలనిజంతో అమ్మో బాబోయ్ అనిపించింది ఇక రియల్ శోభా శెట్టిని చూస్తారంటూ బిగ్‌బాస్ హౌస్ లోకి అడుగుపెట్టింది. అక్కడ తన ఆట తీరు.. ప్రవర్తనతో భారీగా నెగిటివిటీని మూటగట్టుకుంది. హౌస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత తన పని చేసుకుంటూ ఫుల్ బిజీగా ఉంటుంది. ఇటీవలే తన ప్రియుడు యశ్వంత్?తో పెళ్లి తాంబులాలు మార్చుకుంది. మరోవైపు కొత్తింటిని కూడా కొనుగోలు చేసింది. ఇక ఇటీవలే మేకప్ అకాడమీ.. బ్రైడల్ స్టూడియో స్టార్ట్ చేసింది. తాజాగా శోభా ఫోటోస్ వైరలవుతున్నాయి. తెలుపు లెహంగాలో మరింత అందంగా కనిపిస్తుంది శోభా. పాల కడలిలోని దేవకన్యలా కనిపిస్తుంది శోభా. ఈ బ్యూటీ ఫోటోస్ చూసి ఆశ్చర్యపోతున్నారు నెటిజన్స్. ప్రస్తుతం శోభా శెట్టి లేటేస్ట్ ఫోటోస్ వైరలవుతున్నాయి. సరికొత్త లుక్ లో మరింత అందంగా కనిపిస్తుంది శోభా శెట్టి. ఆ ఫోటోలను మీరు చూసేయ్యండి.

# రానా-శేఖర్ కమ్ముల లీడర్ 2 రెడీ?



రానా హీరోగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన లీడర్ సినిమా అందరికీ గుర్తుండే ఉంటుంది. నిజానికి రానా ఈ సినిమాతోనే హీరోగా తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమయ్యాడు. ఈ సినిమా అప్పట్లో ఒక మంచి క్లాసిక్ హిట్ గా నిలిచింది. అవినీతిపరుడైన ఒక ముఖ్యమంత్రి కుమారుడు ఆ ముఖ్యమంత్రి చనిపోవడంతో ఎలా ముఖ్యమంత్రి అయ్యాడు? అయ్యి తన తండ్రి మీద పడిన అవినీతి మరకలు తొలగించ డానికి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు అనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కించారు. ఇక ఈ సినిమా రిలీజ్ అయినప్పుడు మంచి హిట్ టాక్ సంపాదించింది. 2010 సంవత్సరంలో రిలీజ్ అయిన ఈ సినిమాకి శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించగా ఏవీఎం ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నిర్మించారు. గీతా ఆర్ట్స్ సంస్థ డిస్ట్రిబ్యూట్ చేసిన ఈ సినిమా అప్పట్లో హాట్ టాపిక్ అయింది. ఇక ఈ సినిమాలో రానా దగ్గుబాటి సరసన రిచా గంగోపాధ్యాయ, ప్రియా ఆనంద్ లు హీరోయిన్లుగా కనిపించారు. ఇక ఈ సినిమాకి సంబంధించి ఇప్పుడు సీక్వెల్ చర్చలు జరుగుతున్నాయని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ఈ మేరకు పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరుగుతోంది. రానా ప్రస్తుతానికి అనేక సినిమాలు అనౌన్స్ చేస్తున్నాడు కానీ అవి ఇప్పుడు పట్టాలు ఎక్కించే పనులు మాత్రం చేయడం లేదు. ఇక ఈ సినిమాకి సంబంధించిన అనౌన్స్మెంట్ కూడా చేసే అవకాశం కూడా కనిపిస్తోంది. ఎందుకంటే శేఖర్ కమ్ముల సినిమా అయితే పెద్దగా బాడీతో కష్టపెట్టించాల్సిన అవసరం ఉండదు.

## శీతాకాలంలో గుండె జబ్బులను

# దూరం చేసే క్యారెట్ జ్యూస్..

చలికాలం వచ్చిందంటే మార్కెట్‌లో క్యాబేజీ నుంచి బెల్ పెప్పర్ వరకు అన్ని రకాల కూరగాయలు అందుబాటులో ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే క్యారెట్లు మాత్రం సీజన్‌తో సంబంధం లేకుండా ఏడాది పొడవునా మార్కెట్‌లో లభిస్తున్నాయి. కానీ తాజా క్యారెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు క్యారెట్ రసం తాగాలి. క్యారెట్‌లో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా అధిక ఫైబర్ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా క్యారెట్ జ్యూస్ తాగవచ్చు. క్యారెట్‌లో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ సహాయపడుతుంది. వీటిల్లో విటమిన్ సి కూడా అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. చలికాలంలో వచ్చే జలుబును తరిమికొట్టేందుకు క్యారెట్ జ్యూస్‌ని క్రమం తప్పకుండా తాగాలి. చర్మ సమస్యలతో ఇబ్బంది పడేవారు క్లియర్ అండ్ పర్ఫెక్ట్ స్కిన్ పొందడానికి క్యారెట్ జ్యూస్ తాగొచ్చు. విటమిన్ సి, బీటా కెరోటిన్ అనే రెండు యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని దెబ్బతినకుండా కాపాడతాయి. విటమిన్ ఎ చర్మానికి సహజమైన కాంతిని తెస్తుంది.



క్యారెట్‌లో మంచి మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది శరీరంలో సోడియం సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అలాగే, పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. క్యారెట్ జ్యూస్‌లో ఉండే అన్ని పోషకాలు కళ్లకు మేలు చేస్తాయి. క్యారెట్ రసం వయస్సు సంబంధిత ముడతల క్షీణతను నివారిస్తుంది. ఈ జ్యూస్‌లో ల్యూటిన్, జియాక్సంతిన్ ఉంటాయి. ఇది కళ్ళు దెబ్బతినకుండా కాపాడుతుంది.

## న్యూఢిల్లీ: మీకు ఓటర్ కార్డు లేదా..? ఇదే బెస్ట్ ఛాన్స్..

# ఈ అవకాశం అస్సలు మిస్ కావొద్దు



ప్రజలు తమ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి మరో అవకాశం కల్పించింది ఎన్నికల సంఘం. ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎత్తారు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రభుత్వం.. ఇప్పుడు మరోసారి ఓటరు నమోదు, ఓటర్ కార్డులో మార్పులు చేర్పులకు అవకాశం ఇచ్చింది. త్వరలో లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కొత్త ఓటర్ల ప్రక్రియ నమోదుకు శ్రీకారం చుట్టారు. 18 ఏండ్లు నిండే యువతకు ఓటు హక్కు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకొని.. 2024 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండే వారు ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 20 నుంచి ఇప్పటికే ఉన్న ఓటర్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించారు. ఈ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నమోదుతోపాటు బోగస్ ఓట్ల తొలగింపు కూడా చేపట్టనున్నారట. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి జనవరి 6న ముసాయిదా జాబితాను, అదేవిధంగా ఓటర్ల తుది జాబితాను ఫిబ్రవరి 8 నాటికి పూర్తి చేసి రిలీజ్ చేస్తారు. ఈ సారి ఓటు నమోదుపై పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహించనున్నారట. ఓటు హక్కు ఆవశ్యకతను తెలుపుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా ప్రోత్సాహం అందించనున్నారు. ఓటర్ నమోదులో భాగంగా బీఎల్‌ఓలు ఇంటింటినీ తిరిగి వివరాలు సేకరించనున్నారు. ఓటు నమోదు కోసం బీఎల్‌ఓలతో పాటు ఆన్‌లైన్‌లోనూ పేర్లు నమోదు చేసుకోవచ్చు.

అర్హులైన యువత ఓటు నమోదు చేసుకునేలా విద్యాసంస్థల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఓటు కోసం కళాశాలలోనే దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోబో తున్నారట. కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారు ఫారం-6 ఉపయోగించాలి. దీనికి రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు జతపరిచి సబ్మిట్ చేయాలి. ఓటర్ కార్డులో పేరు, పుట్టిన తేదీల్లో తప్పులను సవరించేందుకు ఫారం-8ను ఉపయోగించాలి. ఇందుకోసం 10వ తరగతి మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్‌లలో ఏదో ఒకటి జతపర్చాలి. అదేవిధంగా అడ్రస్ మార్చేందుకు ఫారం- 8%ూ%ను ఉపయోగించాలి. గత చిరునామాతో ఉన్న గుర్తింపు కార్డు జిరాక్స్, ప్రస్తుత చిరునామా ధ్రువీకరణ పత్రాన్ని జత చేసి అర్జీ పెట్టాలి.

## జాజికాయలను ఇలా వాడండి చాలు..

# చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!




మన వంటింట్లో ఉండే సుగంధ ద్రవ్యాల్లో జాజికాయ కూడా ఒకటి. ఇది మనందరికి తెలిసిందే. మసాలా వంటకాల్లో దీనిని ఎక్కువగా వాడుతూ ఉంటాము. జాజికాయ వంటలకు చక్కటి రుచిని తీసుకు రావడంలో ఎంతగానో సహాయపడుతుంది. అలాగే జాజికాయ మన ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇలా పాలల్లో కలిపి నెల నుండి రెండు నెలల పాటు ఇవ్వడం వల్ల పిల్లలు బరువు పెరుగుతారు. వారిలో ఎముకలు ధృడంగా అవుతాయి. నడుము నిలబడని పిల్లలకు నడుము చక్కగా నిలబడుతుంది.దీనిలో ఎన్నో పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఆయుర్వేదంలో కూడా జాజికాయను ఎన్నో అనారోగ్య సమస్యలకు ఔషధంగా ఉపయోగిస్తారు. దీనిత కషాయాన్ని చేసి తీసుకుంటారు. అలాగే పొడిగా చేసి ఔషధంగా వాడుతూ ఉంటారు. జాజికాయ కషాయం వగరుగా, చేదుగా ఉంటుంది. అలాగే వేడి చేసే గుణాన్ని కలిగి ఉంటుంది. అలాగే జాజికాయ ను వాడడం వల్ల శరీరంలో ఉండే ధాతువులు అన్ని చక్కగా పని చేస్తాయి. జాజికాయను వాడడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. యుర్వేదంలో కూడా జాజికాయను ఎన్నో అనారోగ్య సమస్యలకు ఔషధంగా ఉపయోగిస్తారు. దీనిత కషాయాన్ని చేసి తీసుకుంటారు. అలాగే పొడిగా చేసి ఔషధంగా వాడుతూ ఉంటారు. జాజికాయ కషాయం వగరుగా, చేదుగా ఉంటుంది. అలాగే వేడి చేసే గుణాన్ని కలిగి ఉంటుంది. అలాగే జాజికాయ ను వాడడం అనేక సమస్యలు దూరమవుతాయి.

జాజికాయను పొడిగా చేసి చిటికెడు మొత్తంలో తీసుకుని పాలల్లో కలిపి చిన్న పిల్లలకు ఇవ్వడం వల్ల ఎంతో మేలు కలుగుతుంది. ఇలా పాలల్లో కలిపి నెల నుండి రెండు నెలల పాటు ఇవ్వడం వల్ల పిల్లలు బరువు పెరుగుతారు. వారిలో ఎముకలు ధృడంగా అవుతాయి. నడుము నిలబడని పిల్లలకు నడుము చక్కగా నిలబడుతుంది. పిల్లలతో పాటు పెద్దలు కూడా ఈ పొడిని తీసుకోవచ్చు. ఈ పొడిని పాలల్లో కలిపి ఉదయం, సాయంత్రం తీసుకోవడం వల్ల ఎముకలకు సంబంధించిన సమస్యలు రాకుండా ఉంటాయి. కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు తగ్గుతాయి.ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో సప్తధాతువులు ఆరోగ్యంగా, ధృడంగా మారతాయి. అనారోగ్య సమస్యలు మన దరి చేరకుండా ఉంటాయి.

## మరోసారి తెరపైకి 'మూన్ లైటింగ్'..

## ఏడాదికి రూ.2 కోట్లు సంపాదించిన ఐటీ ఉద్యోగి!

మూన్ లైటింగ్ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఒకే సమయంలో ఒకటికి మూడు ఉద్యోగాలు చేసి కోట్లు సంపాదించిన ఉద్యోగి భాగోతం వెలుగులోకి వచ్చింది. 2021 నుంచి మూన్‌లైటింగ్‌కు పాల్పడ్డ ఉద్యోగి ఏడాదికి రూ.2.5 కోట్లు సంపాదించాడు. పైగా మూడో ఉద్యోగం సైతం చేసినట్లు ఒప్పుకున్నాడు. ఇంతకీ ఆ ఉద్యోగి ఎవరు? మూడు ఉద్యోగాలు ఎలా చేశాడు? మూన్‌లైటింగ్! టెక్నాలజీ రంగానికి పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. కోవిడ్-19 విజృంభిస్తున్న సమయంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఉద్యోగులకు ఇంటి వద్ద నుంచి పనిచేసుకునే అవకాశాన్ని కల్పించాయి. దీన్ని ఆసరగా చేసుకున్న ఉద్యోగులు పగలు ఒక సంస్థలో రాత్రి మరో సంస్థలో పనిచేస్తూ రెండు చేతులా సంపాదించారు. దీంతో ప్రొడక్టివిటీ తగ్గడం, ఉద్యోగుల పీఎఫ్ అకౌంట్లు లావాదేవీలు భారీ స్థాయిలో జరగడంతో కంపెనీలు ఉద్యోగులపై చర్యలకు ఉపక్రమించాయి. భారీ ఎత్తున లేఆఫ్స్ ప్రకటించాయి. నాటి నుంచి నియమాకాల విషయంలో హెచ్ ఆర్ విభాగం నిపుణులు కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో అమెరికాలో కాలిఫోర్నియాకు చెందిన ఐటీ ఉద్యోగి నికోలస్ ఫ్లెమ్మింగ్ తాను మూన్‌లైటింగ్‌కు పాల్పడ్డట్లు బిజినెస్ ఇన్‌సైడర్‌తో తన అనుభవాల్ని పంచుకున్నాడు. 2021 నుండి వర్క్ ఫ్రం హెూమ్ చేస్తున్న నికోలస్.. ఏకకాలంలో రెండు ఉద్యోగాలు చేసేవాడు. అది సరిపోదన్నట్లు మూడు ఉద్యోగంలో చేరాడు. కానీ మూడింటిని చేయడం కష్టమని భావించి అందులో ఒక జాబ్‌ను వదిలేశాడు. వారానికి 40 గంటలు పనిచేసిన నికోలస్ ఒక కంపెనీలో ఆఫీస్ వర్క్ చేస్తుంటే.. మరో వర్క్‌లో కేవలం జూమ్ మీటింగ్స్‌లో ఎక్కువగా పాల్గొనడం వల్ల రెండు ఉద్యోగాల్ని



మేనేజ్ చేయడం పెద్దగా కష్టంగా అనిపించలేదు. అయితే తాను మూన్ లైటింగ్ చేసేందుకు చేసేందుకు తన మాజీ బాస్ ప్రోత్సహించడాని, అతని ద్వారానే మరో సంస్థలో ఉద్యోగం సంపాదించుకున్న విషయాన్ని గుర్తు చేశాడు. అదే సమయంతో తాను మూన్‌లైటింగ్‌కు పాల్పడ్డుతునట్లు తన రెండో బాస్ గుర్తించాడు. కానీ నేను సంస్థకు కావాల్సినట్లుగా పనిచేసినంత కాలం ఆ విషయం (మూన్‌లైటింగ్) గురించి పెద్దగా మాట్లాడడు. డెడ్‌లైన్‌లోపే పని పూర్తి చేస్తున్నా. నా వల్ల సంస్థకు లాభం.. నాకూ లాభం. అందులో తప్పేం లేదు కదా. పైగా మూన్ లైటింగ్ వల్ల వృత్తి నైపుణ్యాలలో కొత్త కొత్త మెళుకువలు నేర్చుకోవచ్చు. దాన్ని నేను తప్పపట్టను.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**